ముందుమాట

శ్రీ గురుపూజా విధానమ్ అను యీ పుస్తకము పునర్ముద్రించబడినది. ఇందు గురుస్తోత్రములకు, ఉపనిషత్తులకు, మంత్ర పుష్పానికి తాత్పర్యములను క్లుప్తముగా యివ్వబడినవి. ఇది కేవలము ఆశ్రమ ధర్మము నాచరించు శిష్యులకు కొంత అవగాహన నందించుట కొఱకు మాత్రమే. పూర్తి వివరములు, అనుభవము శ్రీ గురు భోధవల్లనే సాధ్యమని మనవి.

తేది : 29-07-2007

గురువిధేయుడు
కోసూరు మురళీకృష్ణారావు,
చల్లపల్లి, కృష్ణాజిల్లా.

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము

శ్లో॥ విశ్వం దర్పణ దృశ్యమాన నగరీతుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథా నిద్రయా।
యస్సాక్షాత్కురుతే ప్రబోధ సమయే స్వాత్మాన మేవాద్వయం
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥1॥

తా॥ నామరూపాత్మకమైన ఈ సర్వజగతినీ, ఆత్మ చైతన్యమయిన తనలో లీలా మాత్రంగా, స్వానుభవంగా, స్వాత్మగా, అద్దంలో కనిపించే నగరం వలె, స్వప్న దృశ్యం వలె తనకంటె భిన్నంగా ఉందన్న భ్రమకలిగిస్తోందని గుర్తిస్తున్న జగద్గురువైన శ్రీ దక్షిణామూర్తికి నా నమోవాకాలు.

శ్లో॥ బీజస్యాంతరివాంకురో జగదిదం ప్రాక్ నిర్వికల్పం పునః
మాయాకల్పిత దేశకాల కలనా వైచిత్ర్య చిత్రీకృతమ్।
మాయా వీవ విజృంభయ త్యపి మహాయోగీవయః స్వేచ్ఛయా
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥2॥

తా॥ విత్తనంలో మహావృక్షం దాగి ఉన్నట్లుగా గోచరించే ఈ మహావిశ్వమంతా దేశకాలావృతమైన సమస్త చరాచర జగతినీ, ఇంద్రజాలికుని వలె అటులనే మహాయోగివలె, బహిర్గతం చేసి తన మాయాశక్తితో స్వేచ్ఛగా జగన్నాటకాన్ని నడిపే మహాత్ముడైన నా గురువునకు, శ్రీ దక్షిణామూర్తికి ఇదే నా నమస్కృతులు.

శ్లో॥ యస్యైవ స్ఫురణం సదాత్మక మసత్కల్పార్థగం భాసతే
సాక్షాత్తత్వ మసీతి వేదవచసా యో బోధయత్యాశ్రితాన్।
యత్సాక్షాత్కరణాద్ భవేన్న పునరావృత్తి ర్భవాం భోనిధౌ
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥3॥

తా॥ ఎవని వ్యక్తరూరం ఈ ప్రంపంచంగా స్ఫూర్తిస్తూ కూడా నిత్యసత్యమై ప్రకాశిస్తూ ఉంటుందో, శ్రద్ధతో శరణువేడిన వారికి తత్త్వమస్యాది మహావాక్యాలతో

ఎవరు జ్ఞాన బోధ చేస్తుంటారో, ఎవరి జ్ఞాన బోధ వల్ల జనన మరణయుక్తమైన ఈ సంసారచక్రం నుండి ముక్తి పొందుతున్నారో, అట్టి పరమ పవిత్రమైన గురుమూర్తికి శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా నమస్కృతులు.

శ్లో॥ నానాఛిద్ర ఘటోదరస్థిత మహాదీప ప్రభాభాస్వరం
జ్ఞానం యస్యతు చక్షరాది కరణ ద్వారా బహిః స్పందతే ।
జానామీతి యమేవ భాంత మను భాత్యేతత్సమస్తం జగత్
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥4॥

తా॥ ఎవని చైతన్యం, మనకళ్లు చెవులు మొదలయిన ఇంద్రియాలద్వారా, అనేక చిల్లులు కలిగిన కుండలో ఉన్న దీపకిరణాలవలె, పైకి ప్రసరిస్తూ ఉందో, ఏ చైతన్యం ప్రకాశించడం వలన ఈ సమస్త వస్తుమయ మహా ప్రపంచం అంతా తెలియబడుతూ ఉందో, అటువంటి దివ్యమూర్తి సద్గురువు అయిన శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా సమస్కృతులు.

శ్లో॥ దేహం ప్రాణమపీంద్రియాణ్యపి చలాం బుద్ధించ శూన్యం విదుః
స్త్రీ బాలాంధ జడోపమాస్త్వహమితి భ్రాంతా భృశం వాదినః ।
మాయాశక్తి విలాసకల్పిత మహా వ్యామోహ సంహారిణే
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥5॥

తా॥ బుద్ధి పరంగా స్త్రీలవలె, చిన్న పిల్లల వలె, మూఢులవలె విషయాల నర్థం చేసుకునే శక్తిహీనులు, మాయా ప్రభావానికి లోనై, శరీరమే సత్యమనీ, ప్రాణమే సత్యమనీ, ఇంద్రియాలనే సత్యమనీ, మనస్సే సత్యమనీ, నిత్యమూ మార్పు చెందే బుద్ధే సత్యమనీ, శూన్యమే సత్యమనీ శాస్త్రం నుండీ తప్పుగా గ్రహిస్తారు. అట్టి వారి భ్రమలను తొలగించగలిగే పరమ గురువుకు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా ప్రణామాలు.

శ్లో॥ రాహుగ్రస్త దివాకరేందు సదృశో మాయా సమాచ్ఛాదనాత్
సన్మాత్రః కరణోప సంహరణతో యోఽ భూత్సుషుప్తః పుమాన్ ।

ప్రాగస్వాప్సమితి ప్రబోధ సమయే యః ప్రత్యభిజ్ఞాయతే
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥6॥

తా॥ గ్రహణ సమయంలో సూర్యచంద్రులు రాహువుచే కప్పబడినట్లుగా, సర్వేంద్రియ వ్యవహారాలూ ఉపశమించిన సుషుప్తి అవస్థలో ప్రవేశించి మాయావరణతో కూడిన సత్యం సన్నిధిలో విశ్రాంతినంది మళ్ళీ మెలకువలో తాను నిద్రపోయినట్లుగా తెలుసుకునే పరమసత్యానికి శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా ప్రణామాలు.

శ్లో॥ బాల్యాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వాస్వవస్థాస్వపి
వ్యావృత్తా స్వను వర్తమాన మహమిత్యంతః స్ఫురంతం సదా।
స్వాత్మానం ప్రకటీకరోతి భజతాం యో భద్రయా ముద్రయా
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥7॥

తా॥ బాల్య కౌమార యౌవన వృద్ధాప్య దశలలోనూ జాగ్రత్ స్వప్న సుషుప్తి మొదలయిన అన్ని ప్రాణులలోనూ "నేను"గా ఉంటూ, తన భక్తులకు చిన్ముద్ర ద్వారా తన నిజ తత్వాన్ని వ్యక్తం చేసే సద్గురు మూర్తి శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా ప్రణామాలు.

శ్లో॥ విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామి సంబంధతః
శిష్యాచార్య తయా తథైవ పితృపుత్రా ద్యాత్మనాభేదతః।
స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో మాయా పరిభ్రామితః
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥ ॥8॥

తా॥ ఏ పురుషుడు మాయా ప్రభావం వలన జరుగుచున్న కార్యకారణ సంబంధరూపం అయిన విశ్వాన్నీ, శిష్యాచార్య విభేదాన్ని, పితృపుత్ర మొదలైన తేడాలనీ జాగ్రత్ స్వప్నావస్థలనీ విలక్షణంగా ఉండి విలాసంగా చూస్తున్నాడో, ఆ పరమ గురువుకి, శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా ప్రణామాలు.

శ్లో॥ భూరంభాస్యనలోఽనిలోఽంబర మహర్నాథో హిమాంశుః పుమాన్
ఇత్యాభాతి చరాచరాత్మకమిదం యస్యైవ మూర్త్యష్టకమ్ ।
నాన్య త్కించన విద్యతే విమృశతాం యస్మాత్పరస్మాద్ విభోః
తస్మై శ్రీ గురు మూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే ॥ ॥9॥

తా॥ ఎవని అష్టమూర్తులైన భూమి జలము అగ్ని వాయువు ఆకాశం సూర్యుడు చంద్రుడు జీవుడు విరాజిల్లుతున్నారో, ఎవరు చరాచరమయిన జగత్తుగా వ్యక్తమవుతున్నాడో, ఎవనిని ఆరాధించి సర్వ వ్యాప్తమయిన ఆత్మతత్త్వం కంటే వేరుగా రెండవదేదీ లేదని సాధకులు తెలుసుకుంటున్నారో, అట్టి సద్గురువునకు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా ప్రణామాలు.

శ్లో॥ సర్వాత్మత్వ మితి స్ఫుటీకృత మిదం యస్మాదముష్మిన్ స్తవే
తేనాస్య శ్రవణా త్తదర్థ మననాద్ధ్యానాచ్చ సంకీర్తనాత్ ।
సర్వాత్మత్వ మహావిభూతి సహితం స్యాదీశ్వరత్వం స్వతః
సిద్ధ్యేత్ తత్పునరష్టధా పరిణతం చైశ్వర్య మవ్యాహతమ్
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే ॥10॥

తా॥ సర్వాత్మతత్త్వం ఈ స్తుతిలో వివరించబడింది. కాబట్టి దీనిని విని మననం చేసి ధ్యానించి కీర్తించడంలో అష్టమూర్తులైనట్టి మహావిభూతి సిద్ధించును.

ధ్యానం

శ్లో॥ మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం యువానమ్
వర్షిష్ఠాన్తేవ సదృషిగణై రావృతం బ్రహ్మనిష్ఠైః ।
ఆచార్యేంద్రం కరకలిత చిన్ముద్ర మానందమూర్తిం
స్వాత్మారామం ముదిత వదనం దక్షిణామూర్తి మీడే॥ ॥1॥

తా॥ ఆత్మ నిష్ఠుడై ప్రసన్న వదనంతో మౌనంగా చిన్ముద్రాంచిత హస్తంతో, వేద విదులైన వయోవృద్ధులైన మహర్షులకు ఆత్మ విద్యను అతీత పద్ధతిలో

సంకేతముల ద్వారా బోధిస్తున్న యువ గురువు శ్రీ దక్షిణామూర్తిని నేను ఆరాధిస్తున్నాను.

శ్లో॥ వటవిటపి సమీపే భూమిభాగే నిషణ్ణం
సకల ముని జనానాం జ్ఞానదాతార మారాత్।
త్రిభువన గురు మీశం దక్షిణామూర్తి దేవం
జనన మరణ దుఃఖచ్ఛేద దక్షం నమామి॥ ॥2॥

తా॥ మఱ్ఱి చెట్టు క్రింద కూర్చొని తన చుట్టూ ఉన్న మహర్షులకు ఆత్మవిద్యను అందిస్తూ జనన మరణాలతో కూడిన సంసార దుఃఖాలను నిర్మూలిస్తూ ముల్లోకాల చేతనూ గురువుగా కొలవబడే శ్రీ దక్షిణామూర్తికి నమస్కృతులు.

శ్లో॥ చిత్రం వటతరోర్మూలే వృద్ధాః శిష్యా గురుర్ యువా।
గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తు ఛిన్నసంశయాః॥ ॥3॥

తా॥ ఆహా! ఏం ఆశ్చర్యకరం! యువకుడైన గురువు చుట్టూ వృద్ధులైన శిష్యులు శ్రద్ధా భక్తులతో కూర్చొని ఉన్నారు, గురువు తన మౌనంతోనే వారి సర్వ సందేహాలనూ నివారింపగలుగుతున్నాడు.

శ్లో॥ నిధయే సర్వవిద్యానాం భిషజే భవ రోగిణామ్ ।
గురవే సర్వ లోకానాం దక్షిణామూర్తయే నమః॥ ॥4॥

తా॥ భవరోగ బాధితులకు వైద్యుడై జగద్గురువై । జ్ఞాన స్వరూపంగా ప్రకాశించే దక్షిణామూర్తికి నా నమస్కృతులు.

శ్లో॥ ఓం నమః ప్రణవార్థాయ శుద్ధ జ్ఞానైక మూర్తయే।
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః ॥5॥

తా॥ నిత్యశుద్ధుడై, ప్రశాంత స్వరూపుడై, శుద్ధ జ్ఞానమే మూర్తిగా, ప్రణవ నాదమైన ఓంకారానికి లక్ష్యార్థంగా భాసిస్తూ, నిర్మలుడైన దక్షిణామూర్తికి నా నమస్కృతులు.

శ్రీ సద్గురు పాదుకా స్తవము

శ్లో॥ శ్రీ సమంచిత మవ్యయం పరమ ప్రకాశ మగోచరం
భేద వర్జిత మప్రమేయ మనన్త మాద్య మకల్మషం।
నిర్మలం నిగమాన్త మద్వయ మప్రతర్క్య మబోధకం
ప్రాతరే వహి మానసాన్తర్భావ యే ద్గురు పాదుకామ్॥ ॥1॥

తా॥ ఐశ్వర్య ప్రదమైనది, నాశనములేనిది, మిక్కిలి తేజో వంతముగా ప్రకాశించు నట్టిది, అగోచరమైనది, భేద రహితమైనది, దీని గొప్పతనము ఇంతయని చెప్పుటకు వీలులేనిది, అంతము లేనిది, అన్నిటికన్నా మొట్టమొదటిది, నిష్కల్మషమైనది, నిర్మలమైనది, వేద సారమైనదియు, అద్వయమైనది, తర్కముతో తెలియరానిది యగు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిరంతరము నిధి ధ్యాసగానుంచుకొని ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ నాదబిన్దు కళాత్మకం దశనాద భేద వినోదకం
మంత్రరాజు విరాజితం నిజమండలాంతర భాసితం।
పంచవర్ణ మఖండ మద్భుత మాదికారణ మచ్యుతం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥2॥

తా॥ నాదము, బిందువు, కళ మొదలగు వాటికి మూలమైనటువంటిది, నాదములో గల దశవిధములైన భేదములతో వినోదించునది అనగా నాదాతీత మైనది, తన కాంతి మండలత్రయ అంతర్భాగము నందు మిక్కిలి ప్రకాశించునది, అఖండమైనది, అద్భుతమైనది, ఆదికారణమైనది, నాశనము లేనిదియు నగు సద్గురుతత్త్వమును నా అంతరంగమందు నిరంతరము నిధిధ్యాసగా నుంచుకొని ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ వ్యోమ వద్బహిరన్తరస్థిత మక్షరం నిఖిలాత్మకం
కేవలం పరిశుద్ధ మేక మజన్మహి ప్రతి రూపకమ్।

బ్రహ్మతత్త్వ వినిశ్చయం నిరతాను మోక్ష సుబోధకం
ప్రాతరే వహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకమ్॥ ॥3॥

తా॥ అంతరిక్షము పోలి, లోపల వెలుపల వ్యాపకమై, నాశనములేక, సమస్తమును అదేయై, పరిశుద్ధమై ఏకమై పుట్టుకలేనిదై, ప్రతిరూపము మాత్రమే తెలియునదై అందు పరబ్రహ్మ నిర్ణయమై, శాశ్వతముక్తిని చక్కగా బోధపడునట్లు చేయు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ బుద్ధిరూప మబుద్ధికం త్రితయైక కూట నివాసినం
నిశ్చలం నిరత ప్రకాశక నిర్మలం నిజమూలకమ్।
పశ్చిమాన్తర ఖేలనం నిజ శుద్ధ సంయమి గోచరం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యే ద్గురు పాదుకామ్॥ ॥4॥

తా॥ బుద్ధి అరూపకమై, త్రికూటమందు (భూమధ్యములో అజ్ఞా చక్రమందు) సదా నివసించుచు నిరంతరము ప్రకాశించుచు, త్రిగుణాత్మక మాయ నంటక నిర్మలమై, సత్యమునకు మూలమై (అధిష్ఠానమై), సహస్రారము నుండియే జగన్నాటకమును జరుపుచు, సత్యత్వమును గోచరింపజేయు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి, ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ హృద్గతం విమలం మనోజ్ఞ విభాసితం పరమాణుకం
నీల మధ్య సునీల సన్నిభ మాది బిన్దు నిజాం శుకమ్।
సూక్ష్మ కర్ణిక మధ్యమస్థిత విద్యుదాది విభాసితం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥5॥

తా॥ హృదయాలలో సంచరించుచు, మాయనంటక మనోహరమై ప్రకాశించు అణువులలో పరమాణువై, నీలపాప మధ్యమున సునీల పాపలో నీవారశూకము వద్ద సృష్టికి ఆదియైన ఓం బిందువై, సూక్ష్మమైన దుద్దుమధ్యలో

ప్రతిష్ఠితమై సదా సృష్టికి మూలమైన విద్యుతాగ్ని ప్రకాశమై వెలుగొందు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ పంచ పంచ హృషీక దేహ మనశ్చతుష్క పరస్పరం
పంచభూత సకామ షట్క సమీర శబ్ద ముఖేతరమ్।
పంచ కోశ గుణత్రయాది సమస్త ధర్మ విలక్షణం
ప్రాతరేవహి మానసాన్తర్భాన యేద్గురు పాదుకామ్॥ ॥6॥

తా॥ ఐదు ఐదు లైన 25 తత్త్వములతో కూడిన దేహముతో తన అంతః కరణ చతుష్టయముతో పంచభూతముల వలన కలిగిన ప్రతివిషయమును అరిషడ్వర్గముతో వ్యవహరించుటకును, పంచకోశ లక్షణములకును, త్రిగుణములకును, వ్యతిరేక ధర్మము గలిగి, విలక్షణమైన సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ పంచ ముద్ర సులక్ష్య దర్శన భావమాత్ర నిరూపణం
విద్యుదాది ధగద్ధగిత్వ రుచిర్వినోద వివర్ధనమ్।
చిన్ముఖాన్తర వర్తినం విలసద్విలాస మమాయకం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥7॥

తా॥ పంచముద్రలచే లక్ష్యమును చక్కగా దర్శించగల సమాధి కలుగుటకు మూలమై విద్యుదాగ్ని యొక్క ధగద్ధగల ప్రకాశముచే సృష్టి విలాసము లయములకు మూలమై, చిత్తు ద్వారా వర్తించుచు అయినను మాయకులోబడని సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ పంచ వర్ణ రుచిర్విచిత్ర విశుద్ధ తత్త్వ విచారణం
చంద్ర సూర్య చిదగ్ని మండల మండితం ఘన చిన్మయం।
చిత్కళా పరిపూర్ణ మంతర చిత్ సమాధి నిరీక్షణం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥8॥

తా॥ పంచవర్ణములతో చిత్రవిచిత్రముగా ప్రకాశించుచు విశుద్ధ తత్త్వమైన భగవంతుని విచారణలో కలిగిన చంద్ర సూర్య చిదగ్ని అనుమండల త్రయ అనుభవములో గోచరించు గొప్ప చిన్మయాకారము, చిత్కళల పిదప కలుగు పరిపూర్ణమందు లభించగల చిత్సమాధిలో పొంచియుండు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ హంసచార మఖణ్డనాద మనేక వర్ణ మరూపకం
శబ్ద జాలమయం చరాచర జన్తు దేహ నివాసినమ్।
చక్రరాజ మనాహతోద్భవ మేక వర్ణమతః పరం
ప్రాతరేవహి మానసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥9॥

తా॥ జీవ, ఈశ్వరహంసల సంచారమును అఖండ నాదమును, అనేక వర్ణములును లయించుస్థానమైనిదియు చరాచరములలోను జంతువుల దేహములలోను శబ్దజాలమయముగా నివశించు నది గొప్పదైన అనాహత చక్రము నుండి ఉద్భవించినప్పుడు అంతయు ఒకే శబ్దమైన ఓం కారము తప్ప మరేదియు కానిది అయిన సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ జన్మకర్మ విలీన కారణ హేతుభూత మభూతకం
జన్మకర్మ నివారకం రుచి పూరకం భవతారకం।
నామరూప వివర్జితం నిజ నాయకం శుభదాయకం
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ ॥10॥

తా॥ జన్మకర్మలు ఉండుటకును, విలీనమగుటకును, నివారణ యగుటకును, హేతువునై యుండునది, భవమును దాటించుటకును, నామ రూపములు వర్జింపబడుటకును ఏది కారణమో, దానికి సర్వాధికారి, శుభప్రదము అయిన సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ తప్తకాంచన దీప్యమాన మహాణు మాత్ర మరూపకం
చన్ద్రికాన్తర తారకైరవ ముజ్జ్వలం పరమాస్పదమ్।
నీల నీరద మధ్యమస్థిత విద్యుదాది విభాసితం
ప్రాతరేవహి మానసాన్త ర్భావయేద్గురు పాదుకామ్॥ ॥11॥

తా॥ శుద్ధి చేసిన బంగారము వలె ప్రకాశించు లక్షణము గొప్పగా నుండుటయు, అణుమాత్రమై అరూపకమై యుండుటకు అట్లే చంద్రుని వెన్నెలలోను, తారల వెలుగు లోను గల మూల ప్రకాశము వెలువడుటకును ఉపసంహరించబడుటకును ఆధారమైనదియు, నల్లతామర మధ్య నుండి ప్రకాశించు విద్యుత్తేజమైయుండునదియు అయిన సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

శ్లో॥ స్థూల సూక్ష్మ సకారణాన్తర ఖేలనం పరిపాలనం
విశ్వతైజస ప్రాజ్ఞచేతస మస్తరాత్మ నిజాంశుకమ్।
సర్వకారణ మీశ్వరం నిటలాన్తరాళ విహారకమ్
ప్రాతరేవహి మనసాన్తర్భావ యేద్గురు పాదుకామ్॥ ॥12॥

తా॥ స్థూల, సూక్ష్మ, కారణ దేహముల చైతన్యమునకు మూలమైనదియు, జాగ్రత్ స్వప్న, సుషుప్తుల అభిమానులగు విశ్వ తైజస ప్రాజ్ఞులును, తురీయ మందున్న శుద్ధచైతన్యమును, వాటి అంతరముల నుండి విలక్షణమై సాక్షియై యుండునదియు, విశ్వమందు యేకార్యమునకైనను సర్వకారణమును, అధికారియునైన ఈశ్వరుడైన వానికిని ఒక్కటిగా వ్యాపకమై యుండు సద్గురు తత్త్వమును నా అంతరంగమందు నిలిపి ప్రతి ఉదయము గురుపాదముల నాశ్రయింతును.

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచిత
శ్రీమద్గురు పాదుకాస్తవ స్సంపూర్ణం

నిర్వాణషట్కము

మనో బుద్ధ్యహంకార చిత్తాది నాహం
న శ్రోత్రం న జిహ్వా నచ ఘ్రాణనేత్రే
నచ వ్యోమ భూమిర్న తోజో నవాయు
శ్చిదానన్ద రూప శ్శివోఽహం శివోఽహమ్॥ ॥1॥

మనోబుద్ధి చిత్తాహంకారములు నేను కాను, శ్రోత్రము గాని, జిహ్వాగాని, ఘ్రాణముగాని, చక్షువుగాని నేనుకాదు. ఆకాశముగాని భూమిగాని, అగ్ని కాని, వాయువుగాని నేను గాను. చిదానంద రూపుడగు శివుడనే నేను, శివుడనే నేను.

నచ ప్రాణ సంజ్ఞోనవై పంచవాయు
ర్నవా సప్తధాతుర్న వా పంచకోశః
న వాక్పాణి పాదౌ నచోపస్థ పాయు
శ్చిదానంద రూప శ్శివోఽహం శివోఽహం॥ ॥2॥

నేను ప్రాణ సంజ్ఞుడను కాను. పంచవాయువులు గాని, సప్తధాతువులు గాని, పంచకోశములు గాని, వాక్పాణిపాద పాయూపస్థలు గాని నేను కాను. చిదానందస్వరూపుడగు శివుడనే నేను, శివుడనే నేను.

న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ
మదోనైవ మేనైవ మాత్సర్య భావః
న ధర్మో నచార్థో నకామో నమోక్ష
శ్చిదానన్ద రూప శ్శివోఽహం శ్శివోఽహం॥ ॥3॥

రాగ ద్వేషములు నేను కాను, లోభమోహ మద మాత్సర్య భావములు నేను కాను. ధర్మార్థ కామ మోక్షములున్ను నేను కాను. చిదానంద స్వరూపుఁ డగు శివుడనే నేను, శివుడనే నేను.

న పుణ్యం న పాపం నసౌఖ్యం న దుఃఖం

న మన్త్రో న తీర్థం న వేదా న యజ్ఞాః

అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా

చిదానన్ద రూప శ్శివోఽహం శ్శివోఽహమ్॥ ॥4॥

పుణ్యపాపములు నేను కాను, సుఖ దుఃఖములున్ను కాను, మంత్ర తీర్థ వేద యజ్ఞములు నేను కాను. భోక్తృ భోజ్య భోజనములను త్రిపుటి నేను కాను. చిదానంద రూపుఁడగు శివుడనే నేను, శివుడనే నేను.

న మృత్యుర్న శంకా నమే జాతిభేదః

పితానైవ మే నైన మాతా చ జన్మ

న బన్ధుర్న మిత్రం గురుర్నైవ శిష్య

శ్చిదానన్ద రూప శ్శివోఽహం శివోఽహం ॥ ॥5॥

నాకు మృత్యువు లేదు, సంశయము లేదు. జాతి బేధము లేదు, తండ్రి లేడు, తల్లి లేదు, జన్మ లేదు. బంధుమిత్రులు లేరు. గురుశిష్యులు లేరు చినానంద రూపుఁడగు శివుడనే నేను, శివుడనే నేను.

అహం నిర్వికల్పో నిరాకార రూపో

విభూత్వాచ్ఛ సర్వత్ర సర్వేన్ద్రియాణాం

న చాసంగతం నైవ ముక్తిర్న మేయ

శ్చిదానన్ద రూప శ్శివోఽహం శ్శివోఽహం॥ ॥6॥

నేను నిర్వికల్పుడను నిరాకారుడను, కాని అన్నియు అంతటా నేనై సర్వేంద్రియములు నేనేనై యుండినను, అసంగత్వము గాని, ముక్తి గాని వాటి ప్రమేయము గాని నాకు లేదు. చిదానంద రూపుడగు శివుడనే నేను, శివుడనే నేను.

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం నిర్వాణషట్కం సంపూర్ణమ్.

ఓం గురు పరంపరశ్రీ

నారాయణం। పద్మభువం। వశిష్ఠం। శక్తిం చ తత్పుత్ర పరాశరంచ వ్యాసం శుకం గౌడపదం। మహాంతం। గోవిందం। యోగీంద్ర మథాస్య శిష్యం శ్రీ శంకరాచార్య॥ పద్మపాదంచ। హస్తామలకంచ। శిష్యతం తోటకం। వార్తీక కార్యమన్యంతం। అస్మాద్గురు। సంతత। మానతోస్మి బృహద్వా శిష్టం। పరమం ప్రభాకరం। యోగీశ్వరం। రాజఋషి శుకంచ। సాందీప మేవం చాశ్రయం చ। శ్రీధరం। వందే। గురుమూర్తి। గురుపాదు కాంతం శ్రీధరస్వామి। యోగీంద్ర శిష్య। రామావధూతనం॥ అసౌజ్ఞపుట సంజాతం। సదానంద గురుం భజే। సదానంద గురో త్పాదం అజ్ఞాన। ద్వంద। భాస్కరం ఆశ్రితా దివ్య సంరక్షో కల్పపూజా। మహంభజే। సదానంద। గురోత్పాదు। కంజామృత రసాయనం విభిన్నత్వ మనోభృంగం। వెంకటేశాయనే నమః॥ నయో వేదాంత వేద్యాయ నమో భక్త వరప్రదాయ నమః॥ కరుణాకర వెంకటేశాయ నమః॥ శ్రీ రాజయోగి కులవారధి పూర్ణసోమా॥ శ్రీ వెంకటేశ పర పంకజ। భృంగరాజం॥ శ్రీ పూర్ణ బోధ పరతత్వ॥ మహా ప్రకాశం శ్రీ అన్నయార్య॥ గురువర్య మహం భజామి॥ శ్రీరామచంద్ర కరుణాకర పూర్ణసోమా॥ శ్రీ అన్నయార్య॥ పదపంకజ॥ చంచరీకం॥ వేదాంత తత్వ సువిచార సదాపర తత్వం శ్రీ వెంకటార్య గురువర్య మహం స్మరామి సచ్చిదానంద రూపాయ॥ సాక్షి చైతన్య మద్వయం॥ వెంకటేశాయ గురు శిష్యో॥ శేషమాంబ గురో శిష్యో॥ రంగయార్య గురు భజే రంగ యార్య గురో శిష్యో ॥సుందారార్య గురుంభజే॥ సుందారార్య గురో శిష్యో॥ సరోజినీ గురుంభజే ॥అస్మమద్గురు సమారంభ శుకరాజర్షి మధ్యమం॥ బృహ ద్వాశిష్ట పర్యంతం వందే గురు పరంపరం.

శ్రీ గురు స్తోత్రము

గురు(బ్రహ్మా గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పర(బ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥

గురువే (బహ్మ, గరువే విష్ణువు, గురువే మహేశ్వరుడు, గురువే పర(బహ్మము కూడా అట్టి శ్రీ గురువునకు నమస్కారము.

గురుదేవో మహాదేవో గురుదేవో సదాశివః
గురు దైవాత్పరం నాస్తి తస్మై శ్రీ గురవే నమః ॥

గురుదేవుడే మహాదేవుడు, గురుదేవుడే సదాశివుడు, గురుదేవుని కంటె యితరమైన దేదీలేదు. అట్టి గురుదేవునికి నా నమస్కారము.

సంతోషంచ గురుం వందే పరేశాం ముక్తి దాయకం
శాంతి సింహాసనారూఢం ఆనందామృత బోధకం ॥

సంతోష స్వరూపమైన గురునకు వందనము. పరుడైన గురుడు ముక్తి దాయకుడు. శాంతి అను సింహాసనముపై కూర్చుండి యేలువాడు. అట్టి నా గురువే ఆనందముతో గూడిన అమృతత్వమును బోధించువాడు.

సంసార వృక్షమారూఢ పతంతో సరకార్ణవే ।
యేన ఉద్ధరీతాస్సర్వే । తస్మై శ్రీ గురవే నమః॥

సంసారమనే వృక్షము పైకెక్కి, నరకంలోకి పడిపోయే వారందరినీ ఉద్ధరించగల నాగురు దేవునికి నమస్కారము.

అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా,
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః॥

శిష్యునికి అజ్ఞానమనే చీకటి యుండగా గురువు జ్ఞానమను కాటుక పెట్టి ఆ శిష్యుని జ్ఞాననే(తములు తెరుచుకొనునట్లు చేయును. అట్టి గురువుకు నమస్కృతులు.

సర్వశృతి శిరోరత్నం విరాజిత పదాంబుజం
వేదాంతాంబుజ నే(త్రాయ తస్మై శ్రీ గురవే నమః॥

వేదముల శిరోమణులచే (ఉపనిషత్తులచే) నీరాజనము చేయబడిన పాదపద్మములు కలవాడున్నూ, వేదాన్తములు అను పద్మములకు సూర్యుని వంటి వాడున్నూ అగు శ్రీ గురువుకు నమస్కారము.

యస్య స్మరణ మా(త్రేణ జ్ఞాన ముత్పద్యతే స్వయం,
యేనేవ సర్వ సం(ప్రాప్తం తస్మై శ్రీ గురవే నమః॥

దేనిని స్మరించు మా(తముననే జ్ఞానము తానై జనించునో, అన్నింటికిని (ప్రాప్తి స్థానమెవ్వరో ఆ గురువునకు నమస్కారములు.

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః॥

అఖండ మండలాకారుడై, చరాచరములందంతటను వ్యాపించిన ఆ పరమపదస్థుని తెలియ బఱచు శ్రీ గురునికి (పణమిల్లుచున్నాను.

చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతం
నిరంజనం నాద బిందు కళాతీతం తస్మై శ్రీ గురవే నమః॥

చైతన్యమును, శాశ్వతమును, శాంతమును, వ్యోమాతీతమును, నిరంజనమును, నాద బిందు కళాతీతమునునౌ గురునికి (పణమిల్లుచున్నాను.

స్తావరం జంగమం శాంతం అచరం చరమేవచ
వ్యాప్తంయేన జగత్సర్వం తస్మై శ్రీ గురవే నమః॥

సకల స్థావర జంగమములందును సర్వ చరాచరములందును మరియు జగమంతయును వ్యాపించి యున్న ఆ గురునికి నమస్కరింతును.

జ్ఞానశక్తి సమారూఢం తత్త్వ మాలా విభూషితం
భక్తి ముక్తి (ప్రదాతారం తస్మై శ్రీ గురవే నమః॥

జ్ఞానశక్తి యందు అరూఢమైనవాడును సకల తత్త్వములను సూత్రములో గ్రుచ్చిమాలగా చేసి ధరించిన వాడును, నిజమైన భక్తిని, ముక్తిని ప్రసాదించు వాడును అయిన శ్రీ సద్గురు మూర్తికి నమస్కృతులు.

అనేక జన్మ సంప్రాప్తం ధర్మ కర్మ విధాతుమే
జ్ఞాన బోధ ప్రభావేన తస్మై శ్రీ గురవే నమః॥

జ్ఞాన బోధ ప్రభావం చేత శిష్యులకు అనేక జన్మల నుంచీ వచ్చిన ధర్మకర్మలను తుడిచివేసే శ్రీ గురువునకు నమస్కారము.

న గురోరధికం తత్త్వం, న గురోరధికం పరం,
తత్త్వ జ్ఞానాత్పరం నాస్తి, తస్మై శ్రీ గురవే నమః

గురుని మించిన తత్త్వము లేదు, పరము లేదు, గురుతత్త్వమే జ్ఞానము. దీనికి మించినది యేది లేదు, అట్టి గురువునకు నమస్కారము.

మన్నాథో శ్రీ జగన్నాథో మద్గురుశ్చ శ్రీ జగద్గురుః
మమాత్మా సర్వ భూతాత్మా తస్మై శ్రీ గురవే నమః॥

శ్రీ జగన్నాదుడే నా నాధుడు, శ్రీ జగద్గురువే నా గురువు, సర్వ భూతాత్మనే నా యాత్మ, ఆ గురువునికి ప్రణమిల్లుచున్నాను.

కోటికోటి మహాదానాత్ కోటి కోటి మహావ్రతాత్
కోటి కోటి మహా యజ్ఞాత్ తస్మై శ్రీ గురవేనమః॥

కోటానుకోట్ల మహాదానాలు, మహాయజ్ఞాలు, మహావ్రతాలు చేసిన దానికంటె మహత్తైన నా గురుదేవునికి నమస్కృతులు.

కోటికోటి జపాత్కోటి తీర్థాన గహనశృతిః
కోటి దేవార్చనా దేవ తస్మై శ్రీ గురవే నమః

కోటానుకోట్ల జపాలుచేసిన దానికంటెను తిరిగి తిరిగి తీర్థాలు సేవించిన దానికంటెను, కోటి దేవతల నర్చించిన దాని కంటెను మహత్తైన నా గురుదేవునికి నమస్కృతులు.

మహారోగే మహాపాపే మహాభయం మహావిషే
మహా ఆపద వినాశయ పరమం శ్రీ గురుపాదుకామ్ ॥

మహా రోగములను, మహాపాపములను, గొప్ప భయమును, గొప్ప విషమును, తప్పించుకో జాలని మహా ఆ పదలను నాశనము చేయగల నా గురుదేవునికి నమస్కృతులు.

ధ్యానమూలం గురోర్మూర్తిః పూజామూలం గురోర్పదం
మంత్రమూలం గురోర్వాక్యం మోక్ష మూలం గురోర్కృపాః

గురు మూర్తియే ధ్యానమూలము, గురుపదమే పూజా మూలము, గురు వాక్యమే మంత్రమూలము, గురు కృపయే మోక్షానికి మూలము. అట్టి గురుదేవునికి నా నమస్కృతులు.

గురోరాది ననాదశ్చ గురో పరమ దేవతా
గురుమంత్ర స్సమోనాస్తి తస్మై శ్రీ గురవే నమః॥

గురువే ఆదియును, అనాదియును. పరమ దైవతమును గురువే. గురు మంత్రమునకు సమానమైనది లేదు. అట్టి గురునికి ప్రణమిల్లెదను.

సప్త సాగర పర్యంతం తీర్థస్నాన ఫలం లభేత్
గురోరంఘ్రిజలేర్ బిందు సహస్రాం శేన దుర్లభం ॥

సప్తసాగరముల పరిధిలోనున్న అన్ని తీర్థములలో స్నానము చేసిన లభించు ఫలము కన్న గురుపాద ప్రక్షాళనా జలము సేవించిన వేయి రెట్లు అధికము.

గురుదేవో జగత్సర్వం బ్రహ్మ విష్ణు శివాత్మకం
గురోత్పర తరం నాస్తి తస్మై శ్రీ గురువే నమః॥

జగత్తు సర్వమును గురువే. బ్రహ్మ విష్ణు శివ ధర్మములకు గురువే మూలము. గురువు కంటె మించిన యితరము యేదియు లేదు. అట్టి గురుదేవునికి నా వందనములు.

సర్వతీర్థావగాహస్య సంప్రాప్తం యత్ఫలం లభేత్ ।
గురుపాదాంబుజం స్పృష్ట్వా జలం శిరసి ధారయేత్ ॥

సర్వతీర్థములను తిరుగుచు, సేవించుచుండిన, కలుగు పుణ్యఫలము కంటె, గురుపాద ప్రక్షాళనా జలమును శిరస్సుపై ధరించినచో అది ఎంతో అధికము. అట్టి గురుదేవునికి నా వందనములు.

శోషణం పాప పంకశ్చ దీపనం జ్ఞాన శాసనం
గురుపాదోదకం పిబేత్ సంసారార్ణవ తారకం ॥

గురుపాదోదకము సేవించిన, పాపపంకిలము శోషించును, జ్ఞానము వెలిగించబడును, సంసార సాగరమును దాటించును. అట్టి నా గురువుకు నమస్కారము.

అజ్ఞాన మూలహరణం జన్మకర్మ నివారణం
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం గురుపాదోదకం పిబేత్ ॥

నా గురుదేవుని పాదోదక సేవనము చేత అజ్ఞానము సమూలముగా హరించును. జన్మకర్మ చక్రమునుండి దాటుదురు. మరియు జ్ఞాన వైరాగ్యాలను సిద్ధింపచేయును. అట్టి నాగురువుకు నమస్కారము.

గురు పాదోదకం పీత్వా గురోరుచ్ఛిష్ట భోజనం
గురు మూర్తిం సదాధ్యాయేత్ గురునామం సదాజపేత్ ॥

గురుపాదోదక సేవనతో మరియు గురువు మిగిల్చి యిచ్చిన భోజనంతో (భోజనమనగా అనుభవము) ఎల్లప్పుడును గురుస్వరూపమును, నామమును జపించవలెను.

కాశీక్షేత్రం నివాసశ్చ జాహ్నవీ చరణోదకం
గరుర్విశ్వేశ్వర స్సాక్షాత్ తారకం బ్రహ్మ నిశ్చయం ॥

కాశీక్షేత్రంలో నివాసముంటూ, గంగాదేవి జలాలను తన చరణములు తాకుచుండగా, ఆ విశ్వేశ్వరుడు నన్ను తరింపజేసి నాలో బ్రహ్మజ్ఞానమును నిశ్చయముగా కలిగించును. అట్టి వాడే సాక్షాత్తు నా గురుదేవుడు.

గురుమూర్తిం స్మరేన్నిత్యం గురునామం సదాజపేత్
గురోరాజ్ఞాం ప్రకుర్వీత గురోరన్యం న భావయేత్ ॥

ఎల్లప్పుడూ గురు రూపాన్నే స్మరిస్తాను. గురు నామాన్నే జపిస్తాను. గురువు ఆజ్ఞనే పాలిస్తాను, గురువు కంటె వేరైనదేదీ భావించను.

అనన్యా శ్చింత యంతోమాం సులభం పరమం పదం
తస్మాత్ సర్వ ప్రమేత్నేన గురోరారాధనం కురు ॥

వేరు చింతన లేక గురువునే ధ్యానించే వారికి ఆ పరమపదం సులభంగా లభిస్తుంది. కనుక గురువును హృదయ పూర్వకంగా ఆరాధించుటకు గట్టి ప్రయత్నమే చేయాలి.

గుకారో అంధకారశ్చ రుకారో తేజముచ్యతే
అజ్ఞాన నాశకం బ్రహ్మ గురుదేవో నమోస్తుతే॥

'గు'కారము చీకటికి సంకేతము. 'రు' కారము జ్ఞాన ప్రకాశమునకు సంకేతము. అట్టి జ్ఞానప్రకాశముతో అజ్ఞానాంధకారమును పోగొట్టగల సమర్థుడైన నా గురుదేవునికి నమస్కరించుచున్నాను.

గుకారం ప్రథమ శబ్దం మాయాది గుణ సమాశ్రయం
రుకారమద్వయం బ్రహ్మ మాయాభ్రాంతి విమోచనమ్ ॥

'గు'కారమే ప్రథమ శబ్దమైన 'ఓం'కారము. ఇది మాయకు త్రిగుణములకు ఆశ్రయమిచ్చు చున్నది. 'రు'కారము రెండవది లేని ఏకము, బ్రహ్మము. ఇది మాయాభ్రాంతికి కారణమైన ఆవరణ విక్షేపములనుండి, అవిద్యనుండి విముక్తి కలిగించును.

కర్మణా మనసా వాచా నిత్య మారాధనం కురు
దీర్ఘ దండం సమస్కృత్య నిర్లజ్జో గురు సన్నిధౌ॥

గురునకు నమస్కరించేటప్పుడు చుట్టూ ఎంతమంది ఉన్నా సరే, "నేనూ, నా గురువు మాత్రమే ఉన్నామని ఇంకెవ్వరూ లేరని భావనతో, నిత్యము త్రికరణ శుద్ధిగా గురువును ఆరాధించాలి. గురువు కనబడినపుడు సిగ్గువిడిచి సాగిలపడి, సాష్టాంగదండ ప్రణామాలు ఆచరించాలి.

శరీర మర్థప్రాణంచ సద్గురుభ్యో నివేదయేత్
ఆత్మదారాధికం సర్వం సద్గురుభ్యో నివేదయేత్ ॥

శరీరాన్ని, ధనాన్ని ప్రాణము గూడ గురువునకు నివేదించాలి. తన భార్య, సంసారములను, సర్వమును త్యాగము జేసి, సద్గురువుకు సర్వార్పణగావలెను.

గురుధ్యానాత్పరం నాన్యం సత్యం సత్యం న సంశయః
తల్లాభా ర్థంప్రయత్నేన కర్తవ్యం చ మనీషిభిః ॥

గురువును సదా ధ్యానించుట తప్ప మరేమీ లేదు. ఇది ముమ్మాటికి, నిస్సంశయముగా సత్యము. ఈ విధముగా గురువు నుండి లబ్ధిపొందుటకు, సాధకుడైనవాడు సర్వ ప్రయత్నమును చేయవలెను.

శ్రీమత్పరం బ్రహ్మ గురుం ధరామి, శ్రీ మత్పరుబ్రహ్మ గురుంభజామి।
శ్రీమత్పరం బ్రహ్మ గురుం స్మరామి, శ్రీమత్పరం బ్రహ్మ గురం నమామి॥

గురువును పరబ్రహ్మ స్వరూపముగా ధరించి, భజించి, స్మరించి, నమస్కరించు చున్నాను. గురువును తత్త్వముగా భావించి అనుసరించుచున్నాను.

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యం।
ఏకం నిత్యం విమల మచలం సర్వధీసాక్షి భూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుమ్ తం నమామి॥

బ్రహ్మానంద స్వరూపుడు, పరమ సుఖప్రదుడు, శుద్ధజ్ఞాన స్వరూపుడు, ద్వంద్వాతీతుడు, గగనము వంటి వ్యాపకుడు తత్త్వమసి మొదలైన మహా వాక్యాలకు

తాత్పర్యమైనవాడు, ఏకము (అద్వితీయుడు), నిత్యుడు, పరిశుద్ధుడు, నిశ్చలుడు, అందరి బుద్ధులకు ప్రజ్ఞగా సాక్షియు, బుద్ధికి అందని వాడు, త్రిగుణాలు లేనివాడు అయిన శ్రీ గురువునికి నమస్కరిస్తున్నాను.

నిత్యశుద్ధం నిరభాసం నిరాకారం నిరంజనం
నిత్యబోధ చిదానందం తస్మై శ్రీ గురవే నమః॥

నిత్యమైనది, శుద్ధమైనది, దేనిచేతను ప్రకాశింపబడనిది, నిరాకారమైనది, రంజింపబడనిది నిత్య భోధాస్వరూపము, చిదానందము అగునట్టి గురుదేవునికి నమస్కారము.

ఆది శూన్యం నిరాకారం మధ్య శూన్యం నిరామయం
సర్వ శూన్యం నిరాలంబం తస్మై శ్రీ గురవే నమః

ఆది యందున్న శూన్యము నిరాకారము, మధ్యలో (సృష్టిలో)నున్న శూన్యమే నిరామయం (హద్దులు లేని వ్యాపకం), సర్వమైన శూన్యమే యే ఆధారము లేనిది. ఇట్టి త్రిశూన్యమైనట్టి గురువుకు నమస్కారము.

హృదయాంబుజే కర్ణిక మధ్య సంస్థితం, సింహాసనే సంస్థిత దివ్యమూర్తిం
ధ్యాయేత్ గురం చంద్రకళాప్రకాశం, సచ్చిత్సుఖాభీష్టవరం దదామమ్॥

హృదయ పద్మం మధ్యలో కర్ణికపై స్థితిమై సుఖాసీనుడై దివ్యరూపుడై చంద్రరేఖవలె ప్రకాశిస్తూ యుండి సచ్చిదానంద మనేవరాన్ని యిచ్చే వాడయిన సద్గురువుని ధ్యానించుచున్నాను.

శ్వేతాంబరం శ్వేత విలేప పుష్పం, ముక్తామణీ హారదళం త్రినేత్రం
వామాంక పీఠస్థిత దివ్యశక్తిః మందస్మితం పూర్ణ కృపానిధానం ॥

తెల్లని బట్టలు కట్టుకొని, తెల్లని గంధము పూసుకుని, తెల్లనిపూలు పెట్టుకుని ముత్యాల ఆభరణాలు ధరించి, సంతోష వంతుడై తన యెడమ తొడమీద దివ్యశక్తి కూర్చొని ఉండగా, చిరునవ్వుతో కృపాసముద్రుడై వెలుగొందే శివ స్వరూపుడైన గురువుని ధ్యానించుచున్నాను.

ఆనందమానందకరం ప్రసన్నం జ్ఞాన స్వరూపం నిజబోధయుక్తం
యోగీంద్రహృద్యం భవరోగవైద్యం, శ్రీమద్గురుం న్యితమహం నమామి ॥

ఆనంద స్వరూపుడు ఆనంద దాయకుడు, కృపతో అనుగ్రహించువాడు, జ్ఞాన స్వరూపుడు, బోధాస్వరూపుడు, యోగరూపుడు, యోగానికి కేంద్రమైనవాడు జనన మరణ హేతువైన భవరోగమునకు వైద్యుడు అయిన నా శ్రీగురువుకి నిత్యము నమస్కరించుచున్నాను.

యస్వంతం సూరితం సర్వం పరిజ్ఞాన చిదాత్మకం విజ్ఞాన
రూపిణం సాక్షిం భాసస్తేన నమామ్యహం ॥

అంతయు తెలియబడేది, అంతయు పరిజ్ఞానమైనది, చిదాత్మకమైనది, విజ్ఞాన రూపమైనది, సాక్షియైనది వీటనన్నిటిని ప్రకాశింప చేసే గురువునకు నమస్కారము.

ఇదమేవ గురుధ్యానం జ్ఞాన ముత్పద్యతే స్వయం
తస్మాద్గురు ప్రసాదేన నముక్తోభవతి భావయేత్॥

ఈ గురుధ్యానము చేతనే జ్ఞాన ప్రకాశము స్వయముగానే సిద్ధించును. గురువు అను గ్రహము లేనిదే ముక్తి కలుగదని భావము.

గురవో బహువస్యంతి శిష్య విత్తాపహారకం
సద్గురో దుర్లభం దైవం హృత్తాపహారకః॥

శిష్యుల ధనమును దోచుకునే గురువులు లోకంలో చాలామంది ఉన్నారు. కాని శిష్యుడి గుణమాలిన్యము దోచుకొనే, విముక్తి ప్రసాదించు గురువు దొరకుట చాలాకష్టము.

సంసార సాగర సముద్ధరణైక మంత్రం, బ్రహ్మాది దేవముని పూజిత
సిద్ధమంత్రం, దారిద్ర్య దుఃఖ భవరోగ వినాశమంత్రం,
వందే భయాప హర గురురాజ మంత్రం ॥

ఈ మంత్రము సంసార సాగరమునుండి సముద్ధరించు ఏకైక మంత్రము. బ్రహ్మాది దేవముని పూజలకు ఫలము సిద్ధింపజేయు మంత్రము. దారిద్ర్య దుఃఖమును, భవరోగమును నశింపజేయు మంత్రము. మహాభయమును హరించు మంత్రము. ఇది మంత్రములలో కెల్ల గొప్పదైన గురురాజ మంత్రము.

హృదయాచల మధ్యస్థం సర్వాంతర్యామి నం శుభం,
ధ్యాయామి సకల లోకేశం భక్తా భీష్ట ఫల ప్రదం ॥

హృదయాల మధ్య కదలక నుండునది, సర్వాంతర్యామియైనది, సకలలోకేశుల ధ్యానమునకు ధ్యాతయైనది, భక్తుల అభీష్టాన్ని ఫలప్రదం చేయునది, యీ గురుతత్త్వము.

చిదాత్మా సర్వదేవేషు వ్యాప్తం జ్యోతి రూపకం
నిరాలంబం నిర్వికారం తస్మై శ్రీ గురవే నమః॥

సర్వదేవతలు ఆ చిదాత్మయే, అది వ్యాపకం, జ్యోతిరూపకం, దానికి యే ఆధారము లేదు, అది నిర్వికారము. అట్టి గురువునకు నమస్కారము.

నగురోరధికం, నగురోరధికం, నగురోరధికం, నగురోరధికం,
శివశాసనతో, శిశాసనతో, శివశాసనతో, శివశాసనతః
ఇదమేవ శివం, ఇదమేవ శివం, ఇదమేవశివం, ఇదమేవ శివః॥

గురువుకంటె అధికుడు లేడు, ముమ్మాటికిని అధికుడు లేడు. ఇది శివశాసనము, ముమ్మాటికిని శివశాసనమే. ఇదే శివతత్త్వము. ముమ్మాటికిని శితత్త్వమే.

మమ శాసనతో, మమశాసనతో, మమశాసనతో, మమ శాసనతః
విదిదతం, విదితం, విదితం, విదితం
విజినం, విజినం, విజినం, విజినం ।
హరిశాసనతో, హరిశాసనతో, హరిశాసనతో, హరిశాసనతః॥

నా శాసనమును అదే, ముమ్మాటికిని అదే. నాకు తెలిసిన జ్ఞానము అదే, ముమ్మాటికిని అదే. ఇదే హరిశాసనము; ముమ్మాటికిని హరిశాసనమే.

ఓం సద్గురుపరబ్రహ్మణేనమః

ఓం శ్రీ గురుభ్యో నమః

సద్గురు స్తవము

1. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥

2. బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞాన మూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశం తత్వమస్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తన్నమామి॥

3. ఆనంద మానందకరం ప్రసన్నం
జ్ఞాన స్వరూపం నిజ బోధయుక్తం।
యోగీంద్ర హృద్యం భవరోగ వైద్యం
శ్రీమద్గురుం నిత్య మహంన్నమామి॥

4. చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతం నిరంజనం
నాదబిందు కళాతీతం తస్మై శ్రీ గురవే నమః

5. అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాం జనశలాకయాః
చక్షురున్మీలితం ఏనతస్మై శ్రీ గురవే నమః

6. గుశబ్ధ స్యంధకారేస్య రుశబ్ద రస్త న్నిరోధకః
అంధకార నిరోధతత్వాతు గురురిత్యభి ధీయతే॥

7. విఘ్నేశ్వరం విఘ్నశాంత్యైః వాణిం వాచ ప్రవృత్తయే
గురూన్ గూడార్ధ భావనయా ప్రణమాయ్య నిరంతరం
పరిపూర్ణ పరోక్ష తత్వాత్, నిర్వికారశ్చ రూపకం॥

8. చిదానందం గురోర్మిష్యం అన్నప్పాదేశ్య శకాశ్రయోః

9. అంతస్తిమిర నిర్భేద భాసవే కామదేనవే
తదంతే తదంతే వాస్మి కల్పతరవే గురవే నయః॥

10. భవారణ్యం ప్రతిష్టిస్య దిగ్మోహ భ్రాంతి చేతసః
ఏనమే ధర్మతః పంధః తస్మై శ్రీ గురవే నయః॥

11. అస్మద్గురు సమారంభం శుకరాజర్షి మధ్యమం
బృహద్వాశిష్ట పర్యంతం వందే గురు పరం పరం॥

పీఠ పరంపరాధ్యాన శ్లోకములు

1. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥

2. ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మ విద్యా సంప్రదాయ కర్మభ్యో
వంశఋషిభ్యో మహోద్భ్య నమో గురుభ్యః సర్వోపప్లవ రహిత ప్రజ్ఞాన
ఘన ప్రత్యగర్ధో బ్రహ్మైవాహమస్మి బ్రహ్మైవాహమస్మి॥

3. బృహద్వాశిష్టం పరమం ప్రభాకరం। యోగీశ్వరం రాజఋషీం॥
శుకం చ సాందీపమీశం సశ్రియం చక్రిధరం వందే
గురూన్మే గురుపాదుకాంతాం॥

4. శ్రీధర స్వామి యోగీంద్ర శిష్య రామావధూతినః।
హస్తాబ్జపుట సంజాతే సదానంద గురం భజే॥

5. సదానంద గురం పాదా మజ్ఞానాంత భాస్కరాః।
ఆశ్రితాదిత్య సంరక్షాత్కల్ప భూజమహం భజే॥

6. సదానంద గురం పాద కంజామృతం రసాయనం।
పిజన్మత్త మనోభృంగ వెంకటేశ్వర గురం భజే॥

7. నమో వేదాంత వేద్యాయ నమో భక్త వరప్రదాయ
నమః కారుణి కానంత శ్రీ వెంకటేశాయతే నమః॥

8. శ్రీ వెంకటేశ పద పంకజ భృంగరాజం
శ్రీ రాజయోగ కుల వారధి పూర్ణసోమం
శ్రీ పూర్ణ బోధ పరతత్వ మహత్ప్రకాశం
అన్నావధూత గురువర్య మహంభజామి॥

9. అన్నావధూత పాదపంకజ భృంగస్య దీప్తయో।
భక్తానాం పరిపాలాయ చిదానంద గురం భజే॥

అర్చన విధానము

'ఓం' కార వదనాదేవి, **'వాయ'**కార భుజద్వయి
'శి'కార దేహ మధ్యాచ, **'నమ'**కార పదద్వయీ॥

విభూతి స్తోత్రము

భూతిర్భూతికరీ, పవిత్ర జననీ పాపౌఘ విధ్వంసినీ॥
సర్వోపద్రవనాశనీ శుభకరీ సర్వార్థ సంపత్కరీ।
భూతప్రేత పిశాచ రాక్షస గణాధ్యక్షాది సంహారణీ॥
తేజోరాజ్య విశేష మోక్షకరీ భూతిస్సదాధార్యతాం॥

పాద ప్రక్షాళనము

చరణం పవిత్రం వితతం। పురాణం ఏనపూతస్థరతి దుష్కృతాని। ఏనపవిత్రేణ శుద్ధేనపూతా। అతి పాప్మాన మరాతింతరేమా। లోకస్య ద్వారా మచ్చరణం పవిత్రం। జోతిష్ మద్భాజమానం। మహస్వతు అమృతస్యధారా। బహుదాదోహ మాసిం। చరణన్నో లోకేశ్య దిదందధాతు। అచ్ఛిద్రేణ। పవిత్రేజ। అసౌ సూర్యస్య రశ్మిభిః॥

సంకల్పము

ఓం కేశవాయ స్వాహా। ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా। గోవింద, విష్ణు, మధుసూధన, త్రివిక్రమ, వామన, శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదర, సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, పురుషోత్తమ, అధోక్షజ, నారసింహ, అచ్యుత, జనార్ధన, ఉపేంద్ర హరేః శ్రీ కృష్ణాయ నయః, ఉత్తిష్టంతు, భూత పిశాచాః ఏత్ భూమి భారకాః ఏతేషా మవిరోధేన, బ్రహ్మకర్మ సమారంభే ఓం భూః ఓం భువః, ఓం సువః, ఓం మహః, ఓం జనః ఓం తపః, ఓగ్ంం సత్యం॥ ఓంతత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధీయో యోనః, ప్రచోదయాత్, ఓం మాపోజ్యోతి రసోమృతం, బ్రహ్మభూర్భువసువరోం॥ మమ ఉపాత్త దురి తక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభన ముహూర్తే శ్రీ శివ శంభురాజ్ఞా ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వతమన్వంతరె కలియుగే ప్రధమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరత ఖండే మేరోః దక్షిణాదిగ్భాగే, శ్రీశైలస్య యీశాన్య ప్రదేశే, భక్తగృహే, సమస్త, బ్రాహ్మణ దేవతా గురుచరణ సన్నిథౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక, చాంద్రమానే ....సంవత్సరే ....అయనే, ...ఋతౌ, ...మాసే, ...పక్షే, ...తిధౌ, ...వాసరే, శుభనక్షత్రే శుభయోగే, శుభకరణే, ఏవం గుణ విశేషణ, విశిష్టాయాం, శుభతిథౌ, శ్రీమాన్ శ్రీమతః శ్రీగురు గోత్రోద్భవః, శ్రీ గురు గోత్రోద్భవ సచ్చిదానంద నామధేయః, శ్రీ సచ్చిదానందనామ ధేయస్య, అస్మాకం, బృహద్వాశిష్ట, సాంప్రదాయ భుక్తానాం, భక్తి, జ్ఞాన, వైరాగ్య, శమదమాద్యంత, కళ్యాణ గుణ మహదైశ్వర్యాభి వృద్ధ్యర్థం మమ జన్మ జన్మాంతరార్జితం, పాప పుణ్య నివృత్తి ద్వారా, శివజీవైక్య, అపరోక్ష జ్ఞాన సాక్షాత్కార సిద్ధ్యర్థం, ఆవరణ ద్వయదోష నివారణార్థ, విదేహ కైవల్య ప్రాప్త్యర్థం శ్రీ గురు చరణేశ్వర పూజా మహం కరిష్యే॥

తదంగ కలశారాధనం కరిష్యే

కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్రః సమాశ్రితాః మూలే తత్రస్థితే. బ్రహ్మ మధ్యే మాతృ గణాశ్రితా కుక్షౌతు సాగరా సర్వే సప్త ద్వీపావసుంధరః ఋగ్వేదో యజుర్వేదో స్సామవేదో అధర్వణ ః అగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితః ఆకలశే సుధావతే, పవిత్రే పరిశిష్యతే ఉత్తికార్య జ్ఞేషు వద్ధతే ఆపోవా ఇదగ్ం, సర్వం విశ్వ భూతాన్యాపః ప్రాణావాపః పశవమాపో, న్నమామాపో అమృతమాపో, సమ్రాడాపో, విరాడాపో, జ్యోతిగ్ంష్యాపో, యజూగుష్యాపో, సత్యమాప, సర్వే దేవతా పః భూర్భువస్సు వరోం గంగేచ యమునే, కృష్ణా, గోదావరి, సరస్వతి, నర్మదా, సింధు, కావేరి, జలేస్మిన్, సన్నిధిం కురు ఆయాంతు, గురు పూజార్థం దురితక్షయ కారకాః కలశోదకేన, పూజా ద్రవ్యాణి సంప్రోక దేవానాం, ఆత్మానగ్ం సంప్రోక్ష్య.

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥

శ్లో॥ ధ్యాయామి, ఆవాహయామి, ఆసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి, ముఖే ఆచమనీయం సమర్పయామిః దేవదేవ జగన్నాథ, దేవాజ్ఞ, త్రిపురాంతకాః మయాకృత మిదగ్ం స్నానం ప్రీత్యర్థం ప్రతి గుహ్యాతాం ఉపచారిక స్నానం సమర్పయామి॥

శుద్ధోదక స్నానం

శ్లో॥ ఓం ఆపో విష్ణుః మయోభువః తాన పూజ్యేతథా చన మహే రణాయ చక్షసే॥ యోవశ్శివత యోరసః తస్యభాజాయతేనః ఉచతారివమాతోరః। తస్మాహరంగ, మామావః। యశక్షయా యజన్వథ ఆపోజ నిదాచనః శ్రీ సద్గురు స్వామి పరబ్రహ్మణే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి॥

భస్మం

శ్లో॥ భస్మజ్యోతి, స్వరూపాయ, శివాయ పరమాత్మనే షట్ త్రింశ తత్త్వ బీజాయ। నమశ్శాంతాయ తేజసే, శ్రీ సద్గురు స్వామి, పరబ్రహ్మణే నమః భస్మం ధారయామి॥

అభిషేకం

శ్లో॥ ఓం నమశ్శివాయ చ, రుద్రాయ చ, నమస్తామ్రాయచ, అరుణాయచ, నమో ఉగ్రాయచ, నమశ్శృంగాయచ, పశుపతేయచ, నమో ఉగ్రాయచ, భీమాయచ నమో ఆగ్రేవధాయచ, ధూరే వధాయచ, నమో హంత్రేయచ, హనీయ శేయచ, నమో వృక్షేభ్యో హరికే శేభ్యో నమస్తారాయచ, నమ శ్శంభవేయచ, మయోభవాయచ, నమ శ్శంకరాయచ, మయస్కరాయచ, ఓం నమశ్శివాయచ, శివ తరాయచ (అని 11 సార్లు చదువవలెను) హరహర, హరహర, హరహర, మహదేవ శంభో, అమృతాభిషేకమస్తు, కనకాభిషేకమస్తు రుద్రాభిషేక మస్తు.

త్రయంబకం

శ్లో॥ త్రయంబకం, యజామహే, సుగంధిం పుష్టి వర్ధనం
ఉర్వారుక మివ బంధనాత్, మృత్యోర్ముక్షీయ మామృతాత్
శ్రీ సద్గురుస్వామి పరబ్రహ్మణేనమః శ్రీ భస్మం సమర్పయామి॥

వస్త్రం

శ్లో॥ అభివస్త్రా, సువసనా, నేర్షాభిదేనూః, సూదుగపూజమానాం, అభిచంద్ర భక్తవేణు హిరణ్యాభ్యశ్వాను, అధినోదేవ, సోమ, శ్రీ సద్గురు స్వామి పరబ్రహ్మణే నమః, వస్త్రార్థం, పుష్పం సమర్పయామి

యజ్ఞోపవీతం

శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం,

ప్రజాపతేర్యంతు సహజం పురస్తాత్

ఆయుష్యం ప్రతిమంచ శుభ్రం

యజ్ఞోపవీతం బలమస్తు తేజః

శ్రీ సద్గురు స్వామి పరబ్రహ్మణే నమః

యజ్ఞోపవీతం సమర్పయామి॥

గంధం

శ్లో॥ గంధంద్వారా దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహో పహ్వయే శ్రియం

శ్రీ సద్గురు స్వామి పరబ్రహ్మణేనమః గంధం ధారయామి

అక్షతలు

శ్లో॥ ఆయనేతే పరాయణే దుర్వారో హంతు పుష్పిణీ

హృదాస్త్రా పుండరీకాణి సముర్నస్య గృహాయమే,

శ్రీ సద్గురు స్వామి పరబ్రహ్మణే నమః

అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి॥

లింగాష్టకమ్

1. బ్రహ్మమురారి సురార్చిత లిఙ్గం, నిర్మల భాసిత శోభిత లిఙ్గం।
జన్మజ దుఃఖ వినాశక లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
2. దేవముని ప్రవరార్చిత లిఙ్గం, కామదహం కరుణాకర లిఙ్గం।
రావణదర్ప వినాశన లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
3. సర్వ సుగన్ధ సులేపిత లిఙ్గం, బుద్ధివిపర్ధన కారణ లిఙ్గం।
సిద్ధ సురాసుర వందిత లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
4. కనక మహామణి భూషిత లిఙ్గం, ఫణిపతి వేష్టిత శోభిత లిఙ్గం।
దక్ష సుయజ్ఞ వినాశన లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
5. కుంకుమ చన్దన లేపిత లిఙ్గం, పఙ్కజహార సుశోభిత లిఙ్గం।
సంచిత పాపవినాశన లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
6. దేవగణార్చిత సేవిత లిఙ్గం, భావైర్భక్తిభిరేవ చ లిఙ్గం।
దినకర కోటి ప్రభాకర లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
7. అష్టదశోపరి వేష్టిత లిఙ్గం, సర్వ సముద్భవ కారణ లిఙ్గం।
అష్ట దరిద్ర వినాశిత లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥
8. సురగురు సురవర పూజిత లిఙ్గం, సురవన పుష్పసదార్చిత లిఙ్గం।
పరాత్పరం పరమాత్మక లిఙ్గం, తత్ప్రణమామి సదాశివ లిఙ్గమ్॥

లిఙ్గాష్టకమిదం పుణ్యం, పవిత్రం పాపనాశనం।

జ్ఞానసిద్ధికరం శుద్ధం, సాక్షాన్మోక్షై కసాధనమ్॥

పుష్పైః పూజయామి

ఓం సద్గురవే నమః
ఓం పూర్ణాయ నమః
ఓం సర్వాధారాయ నమః
ఓం స్వచ్ఛాయ నమః
ఓం శుద్ధాయ నమః
ఓం నిర్మలాయ నమః
ఓం విశ్వోదరాయ నమః
ఓం నిరాలంబాయ నమః
ఓం రమ్యాయ నమః
ఓం నిర్లేపాయ నమః
ఓం నిర్వాసనాయ నమః
ఓం నిరాధారాయ నమః
ఓం స్వప్రకాశాయ నమః
ఓం నిత్యతృప్తాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం అద్వితీయాయ నమః
ఓం వేదవాశ్యామవేద్యాయ నమః
ఓం పరంజ్యోతిషేన్నమః
ఓం ప్రణవాతీతాయ నమః
ఓం అచలాయ నమః
ఓం అపరిమితాయ నమః
ఓం అప్రమేయాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం అచ్యుతాయ నః

ఓం అహంకార వర్జితాయై నమః
ఓం విశ్వాత్మనే నమః
ఓం ప్రపంచాతీతాయ నమః
ఓం మాననీయాయ నమః
ఓం క్షరాక్షరవిలక్షణాయ నమః
ఓం దృక్కు-దృశ్యాతీతాయ నమః
ఓం ద్వైతాద్వైతవినిర్ముక్తాయ నమః
ఓం అఖండాయ నమః
ఓం ఖండాఖండ విరహితాయ నమః
ఓం ఆది మధ్యాంతశూన్యాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం నిర్వికల్పాయ నమః
ఓం నిరాకారాయ నమః
ఓం నిరఖ్యాతాయ నమః
ఓం పరమానంద స్వరూపాయ నమః
ఓం సగుణ నిర్గుణాతీతాయ నమః
ఓం సర్వసాక్షిణే నమః
ఓం లక్ష్యాతీతాయ నమః
ఓం త్రిగుణాతీతాయ నమః
ఓం సర్వభూతాంతరస్తాయ నమః
ఓం సుఖదుఃఖ విరహితాయ నమః
ఓం జన్మజరామరణ వర్జితాయ నమః
ఓం క్షేత్రజ్ఞాయ నమః
ఓం సర్వోపనిషత్సారాయ నమః

ఓం నిష్కళంకాయ నమః
ఓం నిరాభాసాయ నమః
ఓం స్వచ్ఛందాయ నమః
ఓం సృష్టిస్థిత్యంతకారణాయ నమః
ఓం కర్తృత్వరహితాయ నమః
ఓం సచ్చిదానందాతీతాయ నమః
ఓం అపరోక్షాయ నమః
ఓం సకలమంత్ర స్వరూపాయ నమః
ఓం ఆకాశ తనవే నమః
ఓం నిరాధారాయ నమః
ఓం నిస్తేజసే నమః
ఓం అవికారాయ నమః
ఓం అమలాయ నమః
ఓం పరాత్పరాయ నమః
ఓం పరంధామ్నే నమః
ఓం అజాయ నమః
ఓం అగమ్యాయ నమః
ఓం షడ్గుణైశ్వర్య సంపన్నాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం త్రిమూర్త్యాత్మనే నమః
ఓం అనాద్యంతాయ నమః
ఓం సర్వోపాధి వినుర్ముక్తాయ నమః
ఓం భక్తాభీష్ట ఫలప్రదాయ నమః
ఓం భవరోగ భిషగ్యాయ నమః
ఓం సహస్రార చక్రమధ్యస్థాయ నమః

ఓం సనకాది మునివందితాయ నమః
ఓం కామక్రోధాదిశత్రు నికృంతనాయ నమః
ఓం కరుణారసార్ద్ర హృదయాయ నమః
ఓం బ్రహ్మవిష్ణు మహేశ్వర స్తుత్యాయ నమః
ఓం బ్రహ్మాండ జనకాయ నమః
ఓం పరమ పావనాయ నమః
ఓం దివ్య పురుషాయ నమః
ఓం దీనజనానుగ్రహాయ నమః
ఓం ప్రసన్నపారిజాతాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం నిరుపద్రవాయ నమః
ఓం నిత్య కళ్యాణాయ నమః
ఓం సర్వోపనిషత్పంజర కేరాయ నమః
ఓం శబ్దాతీతాయ నమః
ఓం జగన్నాథాయ నమః
ఓం జగద్గురవే నమః
ఓం విష్ణవే నమః
ఓం సర్వతో భద్రాయ నమః
ఓం నిగమార్థ ప్రతిపాదకాయ నమః
ఓం నిస్సంగాయ నమః
ఓం సహజానందాయ నమః
ఓం చిన్మయాయ నమః
ఓం చిద్రూపాయ నమః

ఓం శ్రీమతే నమః
ఓం సాయుజ్య ప్రదాయ నమః
ఓం పంచబ్రహ్మమయాయ నమః
ఓం అజడాయ నమః
ఓం సర్వభూతాంత ర్వర్తనే నమః
ఓం శబ్దాశబ్ద రహితాయ నమః
ఓం భావ భావవర్జితాయ నమః
ఓం అస్తినాస్తివితాయ నమః
ఓం సర్వోదయాయ నమః
ఓం పదార్థవాచకాయ నమః
ఓం మనోవాగ్గోచరాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః

ధూపము

వనస్పత్యుద్భవైదివ్యై, గంధాద్వైస్యుమనోహరం అగ్రైః
స్సర్వ దేవానాం ధూపోయం, ప్రతిగృహ్యతాం, ధూపమాఘ్రాపయామి॥

దీపము

సాజ్యమేకార్తి సంయుక్తం, వహ్ని నాయోజితం యుతం,
గృహాణ మంగళం దీపం।, త్రైలోక్యం, త్రిమిరాపహం,
శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః దీపం దర్శయామి
ధూపదీపానంతరం, ఆచమ నీయం సమర్పయామి॥

నైవేద్యము

ద్రాక్షఖర్జూరం సంయుక్తం, నారికేళ ఫలాన్వితం
మధు శర్కర సంయుక్తం, నైవేద్యం ప్రతి గుహ్యతాం
నైవేద్యం సమర్పయామి॥
ఓం భూర్భువః స్సువః, ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి, ధీయో యోనః ప్రచోదయాత్

(పగలు) సత్యంత్వర్ణేన పరిషంచామి
(రాత్రి) ఋతంత్వరితేన పరిషించామి
అమృతమస్తు, అమృతోపస్తరణమసి॥

ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా॥
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఉత్తరాపోశనం సమర్పయామి
ఓం సద్యోజాత ముఖాయ స్వాహా, ఓం వామదేవ ముఖాయ స్వాహా॥
ఓం అఘోర ముఖాయ స్వాహా, ఓం తత్పురుష ముఖాయ స్వాహా॥
ఓం ఈశాన్య ముఖాయ స్వాహా॥ శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః
హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి॥
ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి,
కర్మణా మనసా వాచా గురూనాం భక్త వత్సలా
శరీరమర్ధ ప్రాణం చ సద్గురు భ్యోనివేదయేత్॥

తాంబూలం

శ్లో॥ పూగీ ఫలశ్చ కర్పూరైః, నాగవల్లీ దళైర్యుతం
ముక్తా చూర్ణ సమాయుక్తం, తాంబూలం ప్రతి గుహత్యాం
తాంబూలం సమర్పయామి॥

మంగళహారతి

నతత్ర సూర్యోభాతి, నచంద్ర తారకం,
నేమావిద్యుతోభాతి, కుతోయ మగ్నిః
తమేవ మనుభాంతి, మనుభాతి సర్వం
తస్యభాసా, సర్వమిదం విభాసి,
కర్పూర నీరాజనం సమర్పయామి॥

ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి॥
కర్మణా మనసా వాచా గురూనాం భక్త వత్సలా
శరీరమర్ధ ప్రాణం చ సద్గురు భ్యోనివేదయేత్॥

మంత్రపుష్ప సంగ్రహము

ఓం ధాతా పురస్తాద్య ముదాజహార
శుక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చత స్రః
తమేవం విద్వా నమృత ఇహ భవతి
నాన్యః పంథా అయనాయ విద్యతే ।

తా॥ ఓం ప్రథమముగా ప్రజాపతియగు బ్రహ్మ ఎవరిని స్తుతించుటవలన సుఖమార్గమో అది ఆయనను స్తోత్రించుటేయని తెలిపెనో, త్రిజగత్పాలకుడైన ఇంద్రుడు తాను నిమిత్త మాత్రుడని ఎరిగి సర్వదిక్కుల యందలి ప్రజలకూ ఎవనిని సంరక్షకునిగా తెలిసికొని ప్రకటించెనో, ఆయనను (ఆ విరాట్పురుషుని) తెలుసుకొనుటచే మాత్రమే మృత్యుస్థలియగు ఇహమంతయూ అమృతత్వమును పొందుచున్నది. అమృతత్త్వము నందుటకు గాను ఈ సందర్భమున "ఆయనను తెలియుట" వినా – మరియొక మార్గము లేనేలేదని తెలియబడెను.

సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువం
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదమ్॥

తా॥ అనేకమైన శిరస్సులను విశ్వ నేత్రములును కలిగి, యీ సమస్త విశ్వమునకునూ శుభములను సమకూర్చుచు, విశ్వమంతా తనరూపమే అయిన వాడును, జగత్కారణ భూతమున కాద్యుడును మంగళ కరుడునూ యగు పరమాత్మ నాశము లేని వాడునూ, మోక్షపదమునకు ఆధారభూతుడునూ అయివున్నాడు.

విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరి
విశ్వ మే వేదం పురుష స్తద్విశ్వ ముపజీవతి॥

తా॥ విశ్వము కంటె ఉత్కృష్టుడును, శాశ్వతుడును, సర్వాత్మకుడును, నారాయణుడును, వాసన లెల్ల నాశనము చేయువాడును అగు పురుషుడే ఈ లోకములను ప్రకటించెను. లోకములా పురుషునే పరమాత్మునిగా తెలుసుకొనినని. ఆయన నాశ్రయించియే యీ సమస్తమును జీవించుచున్నది.

పతిం విశ్వ స్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతమ్
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం

తా॥ పరిపాలకుడును, యీ సమస్త జీవకోటికి ప్రాణప్రియుడును, నిత్యమును యుండువాడును, మంగళ ప్రదుడును, తన ఔన్నత్యము నుండి యే లవలేశమునూ దిగ జారని వాడునూయగు నారాయణుడు ఒక్కడే. తెలుసుకొనవలసిన ఉత్కృష్ట విషయమును (వేదాంతమును), సర్వలోకములకు ఆత్మవత్ గను, సృష్టి సమస్తమునకు ఆధారమైన వాడై యున్నాడు.

నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః
నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణఃపరః
నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః॥

తా॥ నారాయణుడే పరంజ్యోతియై వున్నాడు. తత్పరాయణమగు ఆత్మయు పరమాత్మయు నారాయణుడే అయివున్నాడు. తాను గుణరహితుడయ్యును. త్రిగుణగణ గ్రామముగా జగత్తును సృజించి – ఈ సర్వమునకును మూలాధారమగు కర్తృత్వము వహించిన పరబ్రహ్మము నారాయణుడే అయివున్నాడు. ఆ బ్రహ్మమును తెలియుటకు ఆశ్రయింపబడు తత్త్వములలో ఉత్కృష్టమైన పరతత్త్వమున్నూ తానేయైవున్నాడు. నారాయణుడే ధ్యాతయు, ధ్యానమునూ అయివున్నాడు. ఆ బ్రహ్మమును తెలియుటకు ఆశ్రయింపబడు తత్త్వములలో ఉత్కృష్టడగు పరముడైవున్నాడు.

యచ్చకించి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతే ఉపివా
అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః॥

తా॥ కంటికి కనబడు నటువంటిదినీ, కనబడకున్ననూ ఇతరుల ద్వారా చెప్పబడుటచే మనకు వినబడుచున్నదినీ అయిన అఖండమైన యే విశాల జగత్తు అయితే ఉన్నదో – ఆ సమస్తమైన జగత్తుకూ బాహ్యాభ్యంతరములు అనగా లోపలా, వెలుపలా కూడా ఆ నారాయణ మయమై ఉన్నది.

అనన్త మవ్యయం కవిగ్ం సముద్రేఽ స్తం విశ్వం శంభువం
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధో ముఖమ్।

తా॥ పరమాత్మ – అంతము లేనివాడును, వ్యయము కానివాడును, సర్వజ్ఞుడును భావుకుడును కల్పనా సమర్థుడును, స్రష్టయును ఈ భవసాగరమును అంతము చేయవాడును, సమస్త జగత్తునకునూ సుఖప్రదాతయును అయివున్నాడు. తలక్రిందైన తామర మొగ్గవలె బంగారు వెలుగులు విరజిమ్ముచూ యున్న జీవుల హృదయమే నారాయణుడు.

అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరి తిష్ఠతి
జ్వాల మాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్॥

తా॥ కంఠమునకు దిగువ, బొడ్డునకు ఎగువజానెడు (12 అంగుళములు) ఎడమున – హృదయమున్నది. ఇది దీపశిఖల వరుసతో ఆవృతమైనట్లు దేదీప్యమానంగా ప్రకాశిస్తుంది.

సన్తతగ్ం శిలాభిస్తు లమ్బత్యాకోశ సన్నిభమ్
తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిం త్సర్వం ప్రతిష్టితమ్॥

తా॥ జ్వాలాయమానమైన అనేక నాడీ సమూహంతో నుండు ఆ హృదయ కమలం మీదే అతి సూక్ష్మమైన రంధ్రమొకటి కలదు. ఈ సర్వస్వమును ఆ రంధ్రము నందే ప్రతిష్ఠితమై యున్నది.

తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః
సోఽ గ్రభు గ్విభజ న్తిష్ఠన్నాహార మజరః కవిః
తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయ స్తస్య సంతతా॥

తా॥ ఆ అగ్ని తనకు ఎదుట నున్న ఆహార పదార్థములను భుజించును. ఇతరములను విభజించుచూ ఉండును. ఆ అగ్నినుండి ప్రభవించు – వెలుగు కిరణములు – పైకిని క్రిందకును – అడ్డము మరియు ఏట వాలులు గనూ సర్వత్రా ప్రసరింప బడుచుండును. తన ఉపాసకులకు తన వంటి తేజము నిచ్చి క్షీణించని స్థితినీ – సర్వజ్ఞతనూ అనుగ్రహించును.

సన్తాప యతి స్వం దేహ మాపాద తల మస్తకః
తస్య మధ్యే వహ్ని శిఖా అణీ యోర్ధ్వా వ్యవస్థితః॥

తా॥ వైశ్వానరుడు అనబడు ఆ మహాఅగ్ని, తననుండి సర్వత్రా వ్యాపించే అగ్ని కిరణముల వేడిమి చేత, తాన ధరించిన దేహమును అరికాళ్ళనుండి బ్రహ్మరంధ్రము వరుకును తపింప చేయు చుండును. అట్టి మహాతాపకమైన రశ్ములు కలిగిన అగ్నుల నడుమ ఆ అగ్ని చక్రమునకు ఇరుసుకొనయో అన్నట్లు ఒక విశిష్టాగ్ని ఊర్ధ్వముఖమై వెలుగుచున్నది.

నీల తో యద మధ్యస్థా ద్విద్యుల్లేఖవ భాస్వరా
నీవారశూక వత్తన్వీ పీతా భాస్వ త్యణుపమా॥

తా॥ ఆ అగ్నిచార నీలమబ్బు నడుమ మెరుపు తీగవలె, సూక్ష్మతమమైన నివ్వరిధాన్యపు గింజయొక్క పై ములుకంత ప్రమాణమున బంగారు కాంతులు విరజిమ్ముచూ ప్రకాశించుచున్నది.

తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః
సబ్రహ్మ స్సశివ స్సహరిస్సేన్ద్ర స్సోఽ క్షరః పరమస్స్వరాట్।

తా॥ ఆ సూక్ష్మ అగ్ని యొక్క అగ్రభాగపు నట్టనడుమనే పరమాత్మ వ్యవస్థితుడై ఉన్నాడు. అతడే సృష్టి కర్తయగు బ్రహ్మ. అతడే లయంకరుడగు శివుడు. అతడే స్థితికరుడైన విష్ణువు, అతడే జగత్ పాలకుడు అగు ఇంద్రుడు. అతడే నాశనము లేని శాశ్వతుడు, అతడే శుద్ధ చిదానంద రూపుడైన పరముడు. అతడే స్వరాట్టు.

రాజాధి రాజాయ పసహ్య సాహినే నమోవయంవై
శ్రవణాయ కుర్మహే సమే కామాన్ కామ కామాయ
మహ్యం కామేశ్వరో వై శ్రవణో దదాతు
కుబేరాయ వై శ్రవణాయ మహారాజాయ నమః॥

తా॥ రాజులెల్లరకను రాజైనవాడికి, పరుల సర్వస్వము నీడేర్చువానికి (హరికి), వైశ్రవణుడనబడు వానికి మేము నమస్కారము చేయుచున్నాము. సర్వ కామములకును అధిపతియైన ఆ వైశ్రవణుడు కాంక్షాపరుడనై నేను కోరుకొను సమస్త వాంఛలను నెరవేర్చును గాక. సర్వసంపన్నిధి యధిపతి, దొడ్డరాజగు వైశ్రవణునకు నమస్కారము.

ఓం తద్బ్రహ్మ ఓం తద్వాయుః ఓం తదాత్మా
ఓం తత్సత్యం ఓం తత్సర్వం ఓం తత్పురోర్నమః॥

తా॥ ప్రణవ ప్రతి పాదితము – లేదా – ప్రణవ స్వరూపమైన అదియే బ్రహ్మమును, అదియే వాయువును, అదియే జీవితమును, అదియే సత్యమును, అదియే సర్వమును, అదియే సర్వస్వమునకునూ ఆద్యమునూ ఆధారభూతమును అయివున్నది. దానికి నమస్కారము.

అన్తశ్చరతి భూతేషు గుహాయం విశ్వమూర్తిషు

(అట్లు) విశ్వమంతయూ తానేయైన ఏ బ్రహ్మము – సమస్త ప్రాణుల యొక్క హృదయముల మధ్యభాగమున చరించుచున్నదో.

త్వం యజ్ఞస్త్వం వషట్కార స్త్వమిన్ద్ర స్త్వగ్ం
రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః
త్వం తదాప ఆపో జ్యోతి రసోఽ మృతం బ్రహ్మ
భూర్భువస్సువరోమ్॥

తా॥ ఆ తచ్ఛబ్దవాచ్యుడవగు పరమేశ్వరా! నీవే యజ్ఞరూపుడవు, నీవే వషట్కారమవు, నీవే ఇంద్రుడవు, విష్ణువవు. బ్రహ్మమును నీవే. సర్వాధారమగు

సలిలమును, ఆ జలముల తేజస్సువు, జలములను ప్రకటించు తేజస్సువు. రసమువు, నాశనము లేనివాడవును (ప్రార్థించెడివారికి) నాశనము లేనట్లు చేయువాడవును, సమస్త బ్రహ్మాండ రూపుడవును, భూలోక భువర్లోక – సువర్లోకములును, ఏకాక్షర బ్రహ్మమగు ఓంకారమును నీవే అయివున్నావు.

ఈశాన సర్వవిద్యానా మీశ్వర సర్వభూతానాం
బ్రహ్మాధిపతిర్ బ్రహ్మణోఽ ధిపతిర్ బ్రహ్మాశివో మే అస్తు సదాశివోం॥

తా॥ ఈశానుడను పేర సర్వవిద్యలకును, వేదములలోను సమస్తప్రాణి కోటిపై అధికారియు బ్రహ్మకు, బ్రహ్మజ్ఞులకు శాసకుడును అగు పరమాత్మ సదా నన్ను అనుగ్రహించుటకు శాంతుడగును గాక!

మంత్రపుష్పం సమాప్తం



నారాయణోపనిషత్

ఓం సహ నావవతు సహనౌ భునక్తు సహ వీర్యం కర వావహై
తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహై

తా॥ ఉపనిషత్తులచే స్తుతింపబడునట్టి నారాయణుడు శిష్యాచార్యులమగు మమ్ములను రక్షించును గాక! శిష్యాచార్యులమగు మమ్ము పోషించును గాక! శిష్యాచార్యములు అగు మేము బ్రహ్మవిద్యకు సంబంధించిన పరాక్రమము గలవారగుదుము గాక! శిష్యాచార్యులమగు మేము పఠించిన విద్య తోజోవంతమగుదుము గాక! మాలోమేము పరస్పర ద్వేషము కలుగని వారగుదుము గాక! బ్రహ్మవిద్యకు సంబంధించిన సకల విఘ్నములను ఉపశమించును గాక! సమస్త దుఃఖములును పరిహరింపబడును గాక!

1. మంత్రం

ఓం అథ పురుషో హవై నారాయణోఽ కామయత్।
ప్రజాస్సృజే యేతి। నారాయణాత్ ప్రాణో జాయతే॥
మన స్సర్వేంద్రియాణిచ । ఖం వాయుర్జ్యోతి రాపః॥
పృథివీ విశ్వస్య ధారణీ । నారాయణాత్ బ్రహ్మా జాయతే॥
నారాయణా ద్రుద్రో జాయతే॥ నారాయణాత్ ఇంద్రో
జాయతే। నారాయణాత్ ప్రజాపతయః ప్రజాయన్తే
నారాయణాత్ ద్వాదశాదిత్యా రుద్రా వసవస్సర్వాణి చ
చందాగ్ంసి నారాయణా దేవ సముత్పద్యన్తే।
నారాయణే ప్రవర్తన్తే నారాయణే ప్రలీయన్తే॥

తా॥ సృష్ట్యాదిని, పరమ పురుషుడగు నారాయణుడు ప్రాణుల సృజింపదలచెను. అపుడు సమిష్టి సూక్ష్మ శరీర రూపియగు హిరణ్యగర్భుడు పుట్టెను. పిదప ఆకాశము, వాయువు, అగ్ని, జలము, ఈ భూమి పుట్టిన వాయెను. ఇటుల నారాయణుని నుండియే బ్రహ్మదేవుడు జన్మించెను. నారాయణుని నుండియే రుద్రుడు జన్మించెను. నారాయణుని నుండియే మరీచి, కశ్యపుడు మున్నగు ప్రజాపతులుద్భవించిరి. నారాయణుని నుండియే ద్వాదశాదిత్యులును, ఏకాదశ రుద్రులును, అష్ట వసువులును, సకల వేదములును ఆవిర్భవించినవి. ఇట్లు సకల చరాచరములును నారాయణుని నుండియే ఉత్పన్నములగు చున్నవి. నారాయణుని యందే యవియివియును ఉండుచున్నవి. కడకు నారాయణుని యందే యివి అన్నియును లయమగు చున్నవి.

(మోక్షము గలగు పర్యంతము సకల జీవులును ఇట్లు మరలమరల జనన మరణములను బొందుచునే యుండును. ఇది సృష్టితత్త్వము)

2. మంత్రం

ఓం ఆథనిత్యో నారాయణః । బ్రహ్మా నారాయణః।
శివశ్చ నారాయణః । శక్రశ్చ నారాయణః । కాలశ్చ నారాయణః।
ద్యావా పృథివ్యౌచ నారాయణః । దిశశ్చనారయణః।
విదిశశ్చ నారాయణః। ఊర్ధ్వం చ నారాయణః
అధశ్చ నారాయణః । అంతర్బహిశ్చ నారాయణః।
నారాయణ ఏవేదగ్ం సర్వం । యద్భూతం యచ్చభవ్యమ్।
నిష్కళో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాతః
శుద్ధో దేవ ఏకో నారాయణః నద్వితీయోఽ స్తికశ్చిత్।
య ఏవం వేద । స విష్ణు రేవ భవతి । సవిష్ణు రేవ భవతి।

తా॥ నారాయణు డొక్కడు మాత్రమే జనన మరణాది రహితుడై శాశ్వతమైయున్నాడు. మూల తత్త్వమును బట్టి పరిశీలించి చూచినచో బ్రహ్మయు నారాయణుడే, శివుడును నారాయణుడే. ఇంద్రుడును నారాయణుడే, భూమ్యాకావములు నారాయణుడే. కాలతత్త్వము నారాయణుడే, దశదిశలు నారాయణుడే, ఊర్ధ్వ భాగము నందున్న దెల్ల నారాయణుడే. భూమికి క్రింది భాగమునందున్న దెల్ల నారాయణుడే. లోపలను, వెలుపలను ఉన్న దంతయూ

నారాయణ స్వరూపమే. మధ్యభాగమున నున్నదియు ఈ దశదిశల నుండున్నదంతయును నారాయణ స్వరూపమే. భూత భవిష్యద్వర్తమాన కాలముల్లో ఏది ఏది గలదో అదియెల్ల నారాయణ స్వరూపమే.

నిర్గుణబ్రహ్మ తత్త్వము : అవయవ రహితుడును, మాయకతీతుడును, మార్పు నొందని వాడును, వాక్కు ద్వారా నిర్వచింప నలవి కాని వాడును, శుద్ధుడును అద్వితీయుడునైన దేవుడగు నారాయణుడు ప్రకాశించు చున్నాడు. పరమార్థతః అతడొక్కడే కలడు. రెండవ దేదియును లేదు. (వానికి భిన్నముగా ఏదియు లేదని అర్థము) ఈ విషయమును ఎవడు అనుభవపూర్వకముగా గుర్తించు చున్నాడో అతడు విష్ణువే యగుచున్నాడు.

(సమస్తము విష్ణుమయమని యెరిగిన వాడు తానును విష్ణువే యగునని అర్థము)

3. మంత్రం

ఓమిత్యగ్రే వ్యాహరేత్ । నమ ఇతి పశ్చాత్ । నారాయణా
యేత్యుపరిష్టాత్ । ఓమిత్యే కాక్షరమ్ । నమ ఇతిద్వే అక్షరే।
నారాయణేతి పంచాక్షరాణి ఏతద్వై నారాయణ
స్యాష్టాక్షరం పదమ్ । యోహవై నారాయణ స్యాష్టాక్షరం
పద మధ్యేతి। అసపబ్రువః సర్వమాయు రేతి।
విన్దతే ప్రాజాపత్యగ్ం రాయస్పోషం గౌపత్యం
తతో అమృతత్త్వ మశ్నుతే తతో అమృతత్త్వ మశ్నుతే ఇతి
యే ఏవం వేద।

తా॥ మొదట "ఓం" అని ఉచ్చరింపవలెయును. ఆ తరువాత "నమో" అని ఉచ్చరింపవలెయును. ఆ తరువాత నారాయణాయ అని ఉచ్చరించ వలెయును. "ఓం" అను అక్షరము ఒకటి, "నమో" అను అక్షరములు రెండు, "నారాయణాయ" అను అక్షరములు ఐదు. ఇది "శ్రీ నారాయణాష్టాక్షర" మహా

మంత్రము. ఎనిమిది అక్షరములు గల ఈ మంత్రమును ఎవడైతే భక్తిశ్రద్ధలతో అత్యంత ప్రీతితో, అత్యధిక విశ్వాసముతో స్మరణము చేయుచున్నాడో అతడు దీర్ఘాయుష్యము గలవాడగును. ప్రజాపతి తత్త్వము బ్రహ్మపదవిని అలంకరించు చున్నాడు. స్వర్గాధిపత్యమును పొందుచున్నాడు. ధనధాన్యాధి ఐశ్వర్య సంపన్నుడగు చున్నాడు. (ఇది వానివాని అర్హత ననుసరించి యేర్పడెడి సకామోపాసనా ఫలము). ఎవడు నిష్కామ భక్తితో ఈ మంత్రమును స్మరణ చేయుచున్నాడో అతడీ ఉపాసన బలము చేత మోక్షమును బడయుచున్నాడు. ఎవ్వడు దీనిని ఎఱుగునో (ఎరిగి ఆచరించుచున్నాడో) అతడు మోక్షమును బడయుచున్నాడు.

4. మంత్రం

ప్రత్యగానందం బ్రహ్మ పురుషం ప్రణవ స్వరూపమ్
అకార ఉకారో మకార ఇతి । తా అనే కథా సమభవత్త దేతదోమితి
యముక్త్వా ముచ్యతే యోగీ జన్మ సంసార బంధనాత్
ఓం నమో నారాయణేతి మంత్రోపాసకః
వైకుంఠ భువనం గమిష్యతి తదిదం పుండరీకం
విజ్ఞాన ఘనం । తస్మాత్త దిదాభ మాత్రం । బ్రహ్మణ్యో
దేవకీ పుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః । బ్రహ్మణ్యః పుండరీకాక్షో బ్రహ్మణ్యో
విష్ణు రచ్యుత ఇతి । సర్వభూతస్థ మేకం వై ।
నారాయణమ్ । కారణ పురుష మకారణ పరం బ్రహ్మ ఓమ్ ।

తా॥ "అ,ఉ,మ" అను మూడు అక్షరములు గలిపి "ఓం" అగుచున్నది. ఈ ప్రణవమునకు అర్థమగు పరబ్రహ్మ ప్రత్యక్కును, ఆనంద స్వరూడునునై యున్నాడు. (ప్రత్యక్కు అనగా ఈ సమస్త దృశ్య వర్గమున కంటేను స్వరూప స్వభావముల చేత వేరుగానుండు వాడని అర్థం) పైన దెలిపిన ప్రణవమును అర్థయుక్తముగా ఏ యోగియైతే స్మరణ చేయుచున్నాడో, అతడు జనన మరణాది బంధము నుండి విడివడుచున్నాడు. "ఓం నమోనారయణాయ" అను ఈ

మంత్రమును ఉపాసించువాడు ప్రకాశవంతమగు వైకుంఠ లోకమును లభింప జేసికొనుచున్నాడు. సర్వవ్యాపమగు పరబ్రహ్మ ఈ హృదయ పుండరీక మందును విజ్ఞాన ఘనమై అంతర్యామిగా అంతరాత్మగా ప్రకాశించుచున్నది. అయ్యది (బుద్ధి వృత్తుల సంధులలోను, శబ్దముల సంధులలోను, రూపముల సంధులలోను) మెరుపు వలె మెరసి మరగుపడుచున్నది. పరమపురుషుడగు ఆ నారయణుడు హితమును గూర్చువాడు. ఆ బ్రాహ్మణ్యుడు దేవకీ పుత్రుడు, మధుసూదనుడు భక్తులకు ఆనందము గల్గించువాడు. స్వరూప జ్ఞానము ద్వారా అజ్ఞానము పారద్రోలి కర్మబంధమును విఛ్ఛిన్నము చేయువాడు. ఆబ్రహ్మస్తంభ పర్యంతము సమస్త భూతములయందును ఒక్కడే నారాయణుడు అంతర్యామియై వెల్గొందుచున్నాడు. పరబ్రహ్మమగు అతడే సర్వవ్యాపియై ఈ కనబడు సర్వమునకు కారణమై తనకు వేరొక కారణము ఏదియు లేనివాడై యున్నాడు.

5. మంత్రం

ఏతదధర్వశిరో యోఽ ధీతే ప్రాతరధీయానో రాత్రికృతం
పాపం నాశయతి । సాయమధీయానో దివసకృతం
పాపం నాశయతి । తత్సాయం ప్రాతర ధీయానోఽ పాపోభవతి ।
మధ్యందిన మాదిత్యాభి
ముఖోఽ ధీయానః మహాపంచ పాతకోప పాత కాత్ప్రముచ్యతే ।
సర్వవేద పారాయణ పుణ్యం లభతే । నారాయణ సాయుజ్య
మవాప్నోతి । శ్రీమన్నారాయణ సాయుజ్య మవాప్నోతి ।
య ఏవం వేద ఇత్యుపనిషత్ ।

తా॥ నాలుగు వేదములకును శిరస్సు అగు ఈ ఉపనిషత్తును ఎవడు ప్రాతఃకాలమున పారాయణ చేయునో, అతడు అజ్ఞాన వశమున రాత్రి యందొర్చిన పాపము నశింపజేసి కొనుచున్నాడు. మధ్యాహ్నకాలమున యెవడు సూర్యునకు అభిముఖముగా వుండి దీనిని పారాయణ చేయునో, అతడు పంచమహా పాతకములను, ఉపపాతకములను పరిహరింప జేసికొనుచున్నాడు. ఎవడు

సాయంకాలమున దీనిని పారాయణ చేయుచున్నాడో అతడు పగటియందు ఒనర్చిన పాపమును నశింపజేసి కొనుచున్నాడు.

ఈ నారాయణోపనిషత్తును పారాయణము చేయువాడు నాలుగువేదములను పారాయణము చేసిన పుణ్యమును లభింపజేసికొనుచున్నాడు. మరియు ఈ ఉపనిషత్పారాయణ పరుడు అంతిమదశ యందు నారాయణ సాయుజ్యమును బడయుచున్నాడు. ఎవడు దీనిని ఎరుగునో (ఎఱిగి అట్లు మెలుగునో) అతడు నారాయణ సాయుజ్యమును బడయుచున్నాడు. ఇట్లు ఉపనిషత్తు చెప్పుచున్నది.

నారాయణ గాయత్రీ మంత్రము :

ఓం॥ నారాయణాయ విద్మహే । వాసుదేవాయ ధీమహి । తన్నో విష్ణుః ప్రచోదయాత్

ఓం॥ సహనావవతు సహనౌ భునక్తు సహవీర్యం । కరవావహై।

తేజస్వి నావధీత మస్తు । మా విద్విషావహై॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

మాండూక్య ఉపనిషత్తు

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః
భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః।
స్థిరైరంగై స్తుష్టువాగ్ం సస్తనూభిర్
వ్యశేమ దేవహితం యుదాయుః॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తా॥ ఓ దేవతలారా। మా చెవులు శుభాన్నే వినుగాక. యజ్ఞ కోవిదులమైన మేము కళ్ళతో శుభాన్నే చూచెదము గాక. మీ స్తోత్రాలను గానం చేసే మేముపూర్తి ఆరోగ్యము, బలముతో మాకు నియమితమైన ఆయుష్కాలం గడపెదము గాక!

స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః
స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్ క్ష్యో అరిష్టనేమిః
స్వస్తి నో బృహస్పతి ర్దధాతు॥

తా॥ శాస్త్ర ప్రశంసితుడైన ఇంద్రుడు, సర్వజ్ఞుడైన పురుషుడు, ఆపదల నుండీ రక్షించే తార్క్ష్యుడు, మా బ్రహ్మ వర్చస్సును పాలించే బృహస్పతి మాకు శాస్త్రాధ్యయనంలో అందు చెప్పబడిన సత్యానుష్ఠానంలో అభ్యుదయాన్ని ఒసగెదరు గాక!

సర్వ శాంతి కలుగు గాక!

ఓ మిత్యేతదక్షర మిదగ్ం సర్వం, తస్యోపవ్యాఖ్యానం,
భూతం భవద్భవిష్యదితి సర్వమోంకార ఏవ ।
యచ్చాన్యత్ త్రికాలాతీతం తదప్యోంకార ఏవ॥

తా॥ "ఓం" అని సంబోధించబడే బ్రహ్మము నాశము లేనిది, సర్వము అయి ఉన్నది. ఇంకనూ, భూత, భవిష్యత్, వర్తమానము లన్నీ ఈ ఓంకారమే. ఇతరమైనది కూడ అదే. త్రికాలాతీతమైనదిన్నూ ఓంకారమే.

సర్వగ్ం హ్యేతద్ బ్రహ్మ, అయమాత్మాబ్రహ్మ, సోఽయమాత్మా చతుష్పాత్

తా॥ నిజముగా ఈ ఆత్మయే బ్రహ్మము, అయినను ఈ ఆత్మ నాలుగు పాదములుగా నాలుగు అవస్థలై యున్నది.

జాగరితస్థానో బహిః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి
ముఖః స్థూలభుగ్ వైశ్వానరః ప్రథమః పాదః॥

తా॥ ఓంకారేశ్వరుడు బహిఃప్రజ్ఞతో జాగ్రదావస్థను, విరాట్పురుషునిగా తన సప్తాంగములతో తన 19 ముఖముల ద్వారా స్థూలభోగమును అనుభవిస్తూ వైశ్వానరుడను పేరుతో ప్రథమ పాదమయ్యెను.

స్వప్నస్థానోఽంతః ప్రజ్ఞః సప్తాంగ ఏకోన వింశతి ముఖః
ప్రవిక్తభుక్ తైజసో ద్వితీయః పాదః ॥

తా॥ ఈ ఓంకారేశ్వరుడే అంతఃప్రజ్ఞతో స్వప్నావస్థను, హిరణ్యగర్భునిగా తన సప్తాంగములతో తన 19 ముఖముల ద్వారా సూక్ష్మ భోగముల ననుభవించుచు సూత్రాత్మ అను పేరుతో ద్వితీయ పాదమయ్యెను.

యత్రసుప్తో న కంచన కామం కామయతే, న కంచన స్వప్నం పశ్యతి, తత్ సుషుప్తమ్॥ సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవానందమయో హ్యానందభుక్ చేతోముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః।

తా॥ ఎక్కడైతే కోరదగిన విషయాలను కోరడో, స్వప్నమును చూడడో, అనగా విశ్వ, తైజస అనుభవములు లేవో, అదే సుషుప్తి. అక్కడ అనేకత్వము పోయి ఏకత్వమైన వాడై, చైతన్యము ఘనీభవించిన వాడై ఆనంద స్వరూపుడై, ఆనందానుభవమై, చైతన్యప్రసరణకు ద్వారమై ప్రాజ్ఞుడనే పేరుతో మూడవ పాదమయ్యెను।

ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషో౽ంతర్యామ్యేష యోనిః
సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానామ్॥

తా॥ ఈ "ఓం" అను సర్వేశ్వరుడు సర్వజ్ఞుడు, అంతర్యామి, సర్వకారణుడు, నిజముగా సకలజీవులకు ఉత్పత్తి నాశనములు చేయువాడు. ఇతడే అవ్యాకృతుడు.

నాంతః ప్రజ్ఞం న బహిః ప్రజ్ఞం నో భయతః ప్రజ్ఞం న ప్రజ్ఞాన ఘనం
న ప్రజ్ఞం నాప్రజ్ఞం । అదృష్టమవ్యహార్య మగ్రాహ్య మలక్షణ మచింత
మవ్యపదేశ్య మేకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం
శివమద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః॥

తా॥ ఈశ్వరుని 4వ పాదము, 4వ అవస్థ అయినది అంతరమైన చేతనకాదు, బహిరమైన చేతన కాదు. ఈ రెండూ చేరిన చేతన కాదు. అస్పష్ట మైనదికాదు. సమిష్టి చేతన కాదు, అచేతన కూడా కాదు. ఇంకొక దానితో పోల్చి చెప్పనలవి కాదు. గుర్తుతో నిర్ణయము కాదు. అగ్రాహ్యము, అనూహ్యము, జాగ్రత్‌స్వప్న సుషుప్త్యావస్థలకు సాక్షిగా ఒకే తత్త్వమైన ఆత్మ అది. అక్కడ వికారములన్నీ నిలిచిపోయి శాంతమే ఉండును. ఇదే తెలిసికోవలసిన శివం, అద్వైతం, ఆత్మ.

సో౽యమాత్మా ధ్యక్షరమోంకారో౽ధిమాత్రం పాదా
మాత్రామాత్రాశ్చ పాదా ఆకార ఉకారో మకార ఇతి॥

తా॥ ఈ ఓంకారము శబ్దముగా చెప్పినప్పుడు దానితో తాదాత్మ్యత చెందాలి. పాదాలతో (అ,ఉ,మ) చెప్పినప్పుడు అవి ఆత్మకు భాగాలనే (అంశాలుగా) ఉపాసన చేయవలె.

జాగరితస్థానో వైశ్వానరో౽కారః ప్రథమా మాత్రా అప్తేరాది మత్వాద్ వా,
ఆప్నోతి హవై సర్వాన్ కామానాదిశ్చ భవతి య ఏవం వేద॥

వైశ్వానరుడు తన జాగ్రదవస్థలో ఓం కారము నందున్న మొదటి మాత్రుక అయిన అకారము. ఒకటి "ఓం" అయితే రెండవది దాని అంశమైన "అ"; తత్త్వములో యీ రెండున్నూ ఆత్మయే.

స్వప్నస్థానః తైజస ఉకారో ద్వితీయా మాత్రా, ఉత్కర్షా దుభయత్వాద్వా,
ఉత్కర్షతి హవై జ్ఞాన సంతతిం సమానశ్చ భవతి, నాస్యా బ్రహ్మవిత్
కులే భవతి య ఏవం వేద॥

తా॥ తైజనుడు తన స్వప్నావస్థలో ఓంకారమందున్న రెండవ మాతృకమైన ఉకారము. తత్త్వములో ఓం మరియు ఉకారము యీ రెండున్నూ ఆత్మయే.

సుషుప్తస్థానః ప్రాజ్ఞో మకారస్తృ తీయా మాత్రా, మితేరపీ తేర్వా, మినోతి
హ వా ఇదం సర్వమపీతిశ్చ భవతి య ఏవం వేద॥

తా॥ సుషుప్తిలో ప్రాజ్ఞుడు మకార మాత్ృకై మూడవ పాదముగా యుండెను. ఓం మరియు మకారము, యీ రెండున్నూ ఆత్మతత్త్వమే.

అమాత్రశ్చతుర్థో౽ వ్యవహార్యః ప్రపంచోపశమః
శివో౽ద్వైత, ఏవమోంకార ఆత్మైవ, సంవిశత్యాత్మ నాత్మానం
య ఏవం వేద య ఏవం వేద॥

తా॥ అమాతృక శబ్దరహితము. ఇది అ,ఉ,మ అంశలకు విలక్షణమైన, తురియావస్థ, నాల్గవది. కాని ఇదియు ఆత్మతత్త్వమే. ఇది నిర్వికార, సర్వాతీతమైన శివతత్త్వము. కనుక ఓంకారమే సర్వసత్తా, ఆత్మతత్త్వము, శివం. నాలుగు పాదాలలో కూడా అదే తత్త్వముండి, అంశలుగా లేకున్ననూ అదే తత్త్వమై యుండుటయే అనుభవము.

సమాప్తమ్

తైత్తిరీయోపనిషత్

భృగువల్లి

మొదటి అనువాకము

ఓం సహ నా వవతు। సహ నౌ భునక్తు। సహ వీర్యం కరవావహై।
తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహై ।
ఓం శాంతిః శాంతిః శాంతిః॥

భృగుర్వై వారుణిః । వరుణం పితర ముపససార । అధీహి భగవో(బ్రహ్మేతి। తస్మా ఏతత్ప్రోవాచ। అన్నం ప్రాణం చక్షుశ్శ్రోత్రం మనో వాచమితి। తగ్ం హో వాచ॥ యతో వా ఇమాని భూతాని జాయంతే । యేన జాతాని జీవంతి । యత్ప్రయం త్యభిసం విశన్తి । తద్వి జిజ్ఞాస స్వ తద్బ్రహ్మేతి । స తపో౽ తప్యత । స తపస్తప్త్వా । ఇతి ప్రథమో౽నువాకః

తా॥ వరుణుని పుత్రుడు భృగువు అతడు తండ్రిని సమీపించి, "భగవాన్। బ్రహ్మమును గూర్చి తెల్పుము అని ప్రార్థించెను. వరుణుడప్పుడు అతనితో అన్నము, ప్రాణము, కన్నులు, చెవులు, మనస్సు, వాక్కు ఇవి బ్రహ్మమును తెలసికొను మార్గములు అని చెప్పెను. ఇంకను ఇటుల చెప్పెను, దేని నుండి ప్రాణులు పుట్టుచున్నవో పుట్టిన తర్వాత ఈ ప్రాణులు దేని వలన జీవించుచున్నవో, పుట్టిన ప్రాణులు తిరిగి మరణించిన తర్వాత దేనిలో లయమగుచున్నవో అదియే బ్రహ్మము. తపస్సు చేసి ఆ బ్రహ్మమును సాక్షాత్కరించుకొనుము అని చెప్పెను. అప్పుడు భృగువు తపస్సు చేసెను.

రెండవ అనువాకము

అన్నం బ్రహ్మేతి వ్యజనాత్। అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే। అన్నేన జాతాని జీవంతి। అన్నం ప్రయం త్యభిసం విశంతీతి। తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితర ముపస సార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ। తపసా

బ్రహ్మ విజిజ్ఞాస స్వ । తపో బ్రహ్మేతి । స తపో౽ తప్యత స తపస్తప్త్వా॥ ఇతి ద్వితీయో౽నువాకః॥

భృగువు తపస్సు చేసి అన్నమును బ్రహ్మముగా తెలిసికొనెను. ఏలన కన్నడు ఈ ప్రాణము అన్నము నుండియే పుట్టుచున్నది, అన్నము వలననే జీవించుచున్నది, మరణించిన తర్వాత అన్నము నందే తిరిగి లీనమగుచున్నది. భృగువు మొదట ఈ విధముగ తెలిసికొనినను, తర్వాత అన్నము బ్రహ్మమనుట సరి కాదని గ్రహించి తండ్రియైన వరుణుని మరలా సమీపించి భగవాన్! బ్రహ్మమును గూర్చి తెలుపుము అని ప్రార్థించెను. వరుణుడు అప్పుడు "తపస్సు చేసి బ్రహ్మమును కన్గొనుము; తపస్సే బ్రహ్మము" అని భృగువుతో చెప్పెను. భృగువు తపస్సు చేసెను.

మూడవ అనువాకము

ప్రాణో బ్రహ్మేతి వ్యజనాత్। ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే। ప్రాణేన జాతాని జీవంతి। ప్రాణం ప్రయం త్యభిసం విశంతీతి। తద్విజ్ఞాయ। పునరేవ వరుణం పితర ముపస సార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ం హోవాచ। తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ। తపో బ్రహ్మేతిస తపో౽తప్యత । స తప స్తప్త్వా। ఇతి తృతీయో౽నువాకః

భృగువు తపస్సు చేసి ప్రాణమును బ్రహ్మముగా తెలిసికొనెను, ఏలన ఈ ప్రాణులన్నియు ప్రాణము నుండియే పుట్టుచున్నవి. ప్రాణము వలననే జీవించుచున్నవి, మరణించిన తర్వాత ప్రాణములోనే లీనమగుచున్నవి. భృగువు మొదట ఈ విధముగ తెలిసి కొనినను తరువాత ఇది సరికాదని గ్రహించి తండ్రియైన వరుణుని మరల సమీపించి "భగవాన్! బ్రహ్మమును గూర్చి తెలుపుము" అని ప్రార్థించెను. వరుణుడు అప్పుడు "తపస్సు చేసి బ్రహ్మమును కన్గొనుము, తపస్సే బ్రహ్మము" అని చెప్పెను. భృగువు తపస్సు చేసెను.

నాల్గవ అనువాకము

మనో్బ్రహ్మేతి వ్యజనాత్। మనసో హ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే।
మనసా జాతాని జీవంతి। మనః ప్రయం త్యభిసం విశంతీతి। తద్విజ్ఞాయ।
పునరేవ వరుణం పితర ముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం
హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాస స్వ। తపో్బ్రహ్మేతి। సతపో౽తప్యత
స తపస్తప్త్వా ॥ ఇతి చతుర్థో౽నువాకః॥

భృగువు తపస్సు చేసి మనస్సును బ్రహ్మముగా తెలిసికొనెను. ఏలన ఈ ప్రాణులన్నియు మనస్సు నుండియే పుట్టుచున్నవి, మనస్సు వలననే జీవించు చున్నవి, మరణించిన తర్వాత మనస్సులోనే లీనమగుచున్నవి. భృగువు మొదట ఈ విధముగా తెలిసికొనినను తర్వాత ఇది సరికాదని గ్రహించి తండ్రియైన వరుణుని మరల సమీపించి, భగవాన్! బ్రహ్మమును గూర్చి తెలుపమని ప్రార్థించెను. వరుణుడు అప్పుడు "తపస్సు చేసి బ్రహ్మమును కొనుగొనుము. తపస్సే బ్రహ్మము" అని భృగువుతో చెప్పెను. భృగువు తపస్సు చేసెను.

ఐదవ అనువాకము

విజ్ఞానం బ్రహ్మేతి వ్యజనాత్। విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే।
విజ్ఞానేన జాతాని జీవంతి। విజ్ఞానం ప్రయంత్యభిసం విశంతీతి। తద్విజ్ఞాయ।
పునరేవ వరుణం పితర ముపస సార। అధీహి భగవో బ్రహ్మేతి। తగ్ం
హోవాచ। తపసా బ్రహ్మ విజిజ్ఞాస స్వ। తపో బ్రహ్మేతి।
న తపో౽తప్యత। న తపస్తప్త్వా ॥ ఇతి పంచమో౽నువాకః॥

భృగువు తపస్సు చేసి విజ్ఞానమును బ్రహ్మముగా తెలిసికొనెను. ఏలన ఈ ప్రాణులన్నియు విజ్ఞానము నుండియే పుట్టుచున్నవి, విజ్ఞానము వలననే జీవించుచున్నవి, మరణించిన తర్వాత విజ్ఞానము నందే లీనమగుచున్నవి. భృగువు మొదట ఈ విధముగ తెలిసికొనెను తర్వాత ఇది సరికాదని గ్రహించి తండ్రియైన వరుణుని మరల సమీపించి భగవాన్! బ్రహ్మమును గూర్చి తెల్పుమని ప్రార్థించెను.

వరుణుడు అప్పుడు "తపస్సు చేసి బ్రహ్మమును కన్గొనుము, తపస్సే బ్రహ్మము" అని భృగువుతో చెప్పెను. భృగువు తపస్సు చేసెను.

ఆరవ అనువాకము

ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్ । ఆనందా ద్ధ్యేవ ఖల్విమాని భూతాని
జాయంతే। ఆనందేన జాతాని జీవంతి। ఆనందం ప్రయంత్యభిసం
విశంతీతి। సైషా భార్గవీ వారుణీ విద్యా। పరమేవ్యోమన్ ప్రతిష్ఠితా।
స య ఏవం వేద ప్రతి తిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి। మహాన్
భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన। మహాన్ కీర్త్యా॥ ఇతి షష్ఠో౽నువాకః

భృగువు తపస్సు చేసి ఆనందమును బ్రహ్మముగా తెలిసికొనెను. ఏలన ఈ ప్రాణులన్నియు ఆనందము నుండియే పుట్టుచున్నవి, ఆనందము వలననే జీవించుచున్నవి, మరణించిన తర్వాత ఆనందములోనే లీనమగుచున్నవి. ఇది ప్రసిద్ధమైన భార్గవీ వారుణీ విద్య! ఇది పరమాత్ముని యందే ప్రతిష్ఠితమై యున్నది. ఇటుల ఈ విద్యను తెలిసికొనిన వాడు పరమాత్మ యందే ప్రతిష్ఠితుడగుచున్నాడు, అతడు అన్నవంతుడు, అన్నాదుడును అగుచున్నాడు, మరియు సంతానమును, పశువులను సమృద్ధిగా పొందువాడగు చున్నాడు. బ్రహ్మవర్చస్సుతోను కీర్తితోను మహాత్ముడగు చున్నాడు.

ఏడవ అనువాకము

అన్నం న నింద్యాత్। తద్ వ్రతమ్ । ప్రాణోవా అన్నమ్। శరీరమన్నాదమ్।
ప్రాణే శరీరం ప్రతిష్ఠి తమ్। శరీరే ప్రాణః ప్రతిష్ఠితః।
తదేతదన్న మన్నే ప్రతిష్ఠితమ్ । సయ ఏతదన్న మన్నే ప్రతిష్ఠితం
వేద ప్రతితిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి। మహాన్ భవతి ప్రజయా
పశు భిర్బ్రహ్మ వర్చసేన । మహాన్ కీర్త్యా। ఇతి సప్తమో౽నువాకః॥

అన్నమును నిందింపరాదు. ఉపాసకుని కిది వ్రతము. ప్రాణమే అన్నము, శరీరము అన్నాదము. ప్రాణము నందు శరీరము ప్రతిష్ఠితమై యున్నది.

శరీరము నందు ప్రాణము ప్రతిష్ఠితమైయున్నది. ఎవడు ఈ విధముగా అన్నము అన్నము నందే ప్రతిష్ఠితమైనదిగా ఎరుగుచున్నాడో అతడు కూడ ప్రతిష్ఠితుడగుచున్నాడు. అన్నవంతుడును అన్నాదుడును అగుచున్నాడు. సంతానమును, పశువులను సమృద్ధిగా పొందువాడగు చున్నాడు. బ్రహ్మవర్చస్సుతోను, కీర్తితోనూ మహాత్ముడగుచున్నాడు.

ఎనిమిదవ అనువాకము

అన్నం న పరిచక్షీత। తద్ వ్రతమ్ । ఆపోవా అన్నమ్।
జ్యోతిరన్నాదమ్ । అప్సుజ్యోతిః ప్రతిష్ఠితమ్। జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః।
తదే తదన్నమన్నే ప్రతి తిష్ఠతి । అన్నవా నన్నాదో భవతి। మహాన్
భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మ వర్చసేన। మహాన్ కీర్త్యా॥
ఇతి అష్టమోఽనువాకః॥

అన్నమును నిరసన భావముతో నిరాకరింపకూడదు! ఉపాసకుని కది వ్రతము. నీరే అన్నము, జ్యోతి అన్నాదము, జ్యోతి నీటిలో ప్రతిష్ఠితమై యున్నది. నీరును జ్యోతిలో ప్రతిష్ఠితమై యున్నది. కనుక ఈ అన్నము అన్నము నందు ప్రతిష్ఠితమై యున్నది. ఎవడు ఈ విధముగా అన్నము అన్నము నందు ప్రతిష్ఠితమైనదని ఎరుగుచున్నాడో అతడు కూడా ప్రతిష్ఠితుడగు చున్నాడు, అన్నవంతుడును అన్నాదుడును అగుచున్నాడు. సంతానమును పశువులను సమృద్ధిగా పొందువాడగు చున్నాడు, బ్రహ్మవర్చస్సుతోను, కీర్తితోను మహాత్ముడగుచున్నాడు.

తొమ్మిదవ అనువాకము

అన్నం బహుకుర్వీత। తద్వ్రతమ్। పృథివీ వా అన్నమ్।
ఆకాశోఽన్నాదః। పృథివ్యా మాకాశః ప్రతిష్ఠితః। ఆకాశే పృథివీ
ప్రతిష్ఠితా। తదేతదన్న మన్నే ప్రతిష్ఠితమ్। సయ ఏతదన్నమన్నే
ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి। మహాన్ భవతి
ప్రజయా పశుభిర్బ్రహ్మ వర్చసేన। మహాన్ కీర్త్యా। ఇతినవమోఽనువాకః॥

అన్నమును ఎక్కువగా సంపాదింపవలయును, ఉపాసకునకది వ్రతము. భూమియే అన్నము, ఆకాశము అన్నాదము. భూమియందు ఆకాశము ప్రతిష్ఠితమై ఉన్నది. ఆకాశము నందు భూమియు ప్రతిష్ఠితమై యున్నది. కనుక ఈ అన్నము అన్నము నందు ప్రతిష్ఠితమై యున్నది. ఎవడు ఈ విధముగా అన్నము అన్నము నందు ప్రతిష్ఠితమైనదని ఎరుగుచున్నాడో అతడు కూడా ప్రతిష్ఠితుడగు చున్నాడు. అన్నవంతుడును, అన్నాదుడును అగుచున్నాడు. సంతానమును, పశువులను సమృద్ధిగా పొందువాడగు చున్నాడు. బ్రహ్మ వర్చస్సుతోను, కీర్తితోను మహాత్ముడగుచున్నాడు.

పదవ అనువాకము

న కంచన వసతౌ ప్రత్యా చక్షీత। తద్వ్రతమ్। తస్మాద్యయా
కయాచ విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్। అరాధ్యస్మా అన్నమిత్యా
చక్షతే। ఏతద్వైముఖతోఽన్నగ్ం రాద్ధమ్। ముఖతోఽస్మా అన్నగ్ం
రాధ్యతే। ఏతద్వైమధ్యతోఽ న్నగ్ం రాద్ధమ్। మధ్యతోఽస్మా అన్నగ్ం
రాధ్యతే। ఏతద్వా అన్తతోఽన్నగ్ం రాద్ధమ్ । అన్తతోఽస్మా అన్నగ్ం
రాధ్యతే। య ఏవం వేద। క్షేమ ఇతివాచి। యోగక్షేమ ఇతి
ప్రాణాపానయోః । కర్మేతి హస్తయోః। గతి రితి పాదయోః। విముక్తి
రితిపాయౌ। ఇతి మానుషీ స్సమాజ్ఞాః। అథదైవీః । తృప్తిరితి
వృష్టౌ। బలమితి విద్యుతి । యశ ఇతి పశుషు। జ్యోతి రితి నక్షత్రేషు
ప్రజాతి రమృత మానన్ద ఇత్యుపస్థే। సర్వమిత్యాకాశే। తత్ప్రతిష్ఠేత్యుపా
సీత। ప్రతిష్ఠావాన్భవతి। తన్మహ ఇత్యుపాసీత। మహాన్భవతి।
తన్మన ఇత్యుపాసీత। మానవాన్భవతి। తన్నన ఇత్యుపాసీత
నమ్యన్తేఽ స్మైకామాః। తద్బ్రహ్మేత్యుపాసీత। బ్రహ్మవాన్భవతి।
తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత। పర్యేణం మ్రియంతే ద్విషన్త
స్సపత్నాః। పరయేఽ ప్రియాభ్రాతృవ్యాః। సయశ్చాయం పురుషే।
యశ్చాసావాదిత్యే। స ఏకః। స య ఏవం విత్। అస్మాల్లోకాత్ప్రేత్య।

**ఏతమన్న మయమాత్మాన ముప సంక్రమ్య। ఏతం ప్రాణమయ మాత్మాన
ముప సంక్రమ్య। ఏతం మనోమయ మాత్మాన
ముప సంక్రమ్య। ఏతం విజ్ఞానమయ మాత్మాన
ముప సంక్రమ్య। ఏత మానన్దమయ మాత్మాన ముప సంక్రమ్య । ఇమాన్లో
కాన్కామాన్నీ కామ రూప్యను సంచరన్। ఏత త్సామగాయన్నాస్తే।
హాఽ వు హాఽ వు హాఽ వు। అహమన్న మహమన్న మహమన్నమ్।
అహమన్నాదోఽ హమన్నాదోఽ హమన్నాదః । అహగ్ శ్లోకకృదహగ్గ్
శ్లోక కృదహగ్ శోకకృత్। అహమస్మి ప్రథమజా ఋతాస్య।
పూర్వం దేవేభ్యో అమృత స్యనాఽ భాయి। యో మాదదాతి స ఇదేవ
మాఽ వాః। అహమన్నమన్న మదిన్త మాఽ ద్మి। అహం విశ్వం భువన
మభ్యభవాఽ మ్। సువర్ణ జ్యోతీః। య ఏవం వేద। ఇత్యుపనిషత్।
ఇతి దశమోఽ ను వాకః।**

ఆశ్రయమును కోరి ఇంటికి వచ్చిన అతిథి నెవరిని గాని నిరాకరించి పంపకూడదు. అది ఉపాసకునకు వ్రతము. కనుక అతిథి, అభ్యాగతుల సేవకై అన్నమును బహు ఉపాయములతో ఎక్కువ సంపాదింపవలయును. సద్గృహస్థులు అతిథులకై అన్నము సిద్ధముగా వున్నది అని పలుకుదురు. (అనగా అతిథులు ఏ సమయాన వచ్చినా వారికోసం అన్నాదులు సిద్ధం చేయుదురు). ఎవరు సిద్ధమైన అన్నమును అత్యంత శ్రద్ధా భక్తులతో సమర్పింప బడిన అన్నమును పొందుదురో, ఎవరు తక్కువ శ్రద్ధతో ఈ సిద్ధమైన అన్నమును అతిధులకు సమర్పించుదురో వారికిని అదే విధముగా అన్నము లభ్యమగును. ఎవరు అత్యంత నిరసన భావముతో ఈ సిద్ధమైన అన్నమును అతిథులకు సమర్పించుదురో వారికిని అదే విధముగా అన్నము లభ్యమగును.

పూర్వానువాకంతో కలిపి దీనిని చదవాలి. ఇది పృథివిని, ఆకాశాన్ని అన్నముగను, అన్నాదముగను ఉపాసించే వానికై చెప్పబడింది. ఈ పృథివ్యాకాశకోపాసకుడు ఆశ్రయాన్ని కోరివచ్చిన అతిథిని వెనక్కు పంపకూడదు.

ఆశ్రయమిచ్చి అన్నం పెట్టకుండా ఉండటం ఎలా? కనుక అతిథి అభ్యాగతుల కోసంఎల్లప్పుడునూ ఆహార పదార్థములను సిద్ధము చేసి ఉండాలి. వీరు ఎప్పుడు వస్తారో, ఎంతమంది వస్తారో తెలియదు కనుక ముందుగానే అన్నీ యథేష్టపరిమాణంలో సమకూర్చి సిద్ధము చేసి ఉండాలి. దేవ, ఋషి, పితృ, న్న, భూత యజ్ఞాలైదు మహాయజ్ఞాలు. ఇక్కడ న్నయజ్ఞం యొక్క ప్రాముఖ్యత చెప్పబడుతూ ఉంది.

ముఖతః మధ్యతః అంతతః అని వాడబడ్డ ఈ మూడు పదాలకు గీతలో దానాన్ని గూర్చి చెప్పబడ్డ సాత్విక, రాజస, తామస శ్రద్ధలుగా గ్రహించాలి. చేసిన వారికి పనికి తగ్గఫలితం లభించుతుంది. అనేది ఇక్కడ నొక్కి చెప్పబడింది. ఆచార్యులు ఈ పదాలకు మరొక విధంగాను అర్థం చెప్పారు. ముఖతః అంటే మొదట వయస్సులోను, మధ్యతౌ అంటే మధ్య వయస్సులోను, అంతతః అంటే ముసలి వయస్సులోను అని అర్థం. అనగా ప్రథమ వయస్సులో సాత్విక శ్రద్ధతో అన్నదానం చేసిన వారికి అదే వయస్సులో అదే రీతిగా అన్నం లభించుతుంది. మధ్యతః, అంతతః అనే పదాన్ని గూడ పై విధంగానే అర్థం చేసుకోవాలి.

వైదిక దశశాన్తి మంత్రములు

ఓం శంనోమిత్రః। శంవరుణః । శంనో భవత్వర్యమా।
శంన ఇన్ద్రో బృహస్పతిః। శంనో విష్ణు రురుక్రమః।
నమో బ్రహ్మణే। నమస్తే వాయో। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాఽసి।
త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యామి।
సత్యం వదిష్యామి। తన్మామవతు। తద్వక్తార మవతు। అవతుమాం।
అవతు వక్తారమ్॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥

(కృష్ణ యజుర్వేదము తైత్తరీయ ఉ॥ 1-1-1)

తా॥ సూర్యుడు మాకు సుఖమును కలుగుచేయును గాక । వరుణుడు మాకు సౌఖ్యము నొసంగుగాక। అట్లే ఆర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, వ్యాప్తరూపుడగు విష్ణువు మాకు సుఖమును గలుగజేయుదురు గాక। బ్రహ్మ స్వరూపమైన వాయువునకు నమస్కారము. ఓ వాయువా! నీవే ప్రత్యక్షమైన బ్రహ్మ స్వరూపుడవు. కావున నిన్నే ప్రత్యక్షమైన బ్రహ్మ స్వరూపముగా చెప్పగలను. నిన్ను ఋత స్వరూపముగను చెప్పగలను. (శాస్త్రమును, కర్తవ్యమును, అతిక్రమింపకుండ బుద్ధియందు లెస్సగ నిశ్చితమగు అర్థము ఋతమనబడును) సత్య స్వరూపముగను వచింపగలను. ఆ బ్రహ్మము నన్ను రక్షించును గాక! ఆచార్యుని రక్షించును గాక। ప్రణవ స్వరూపమగు నో పరబ్రహ్మమా। ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధి దైవిక తాపములు శమనమగుగాక!

ఓం సహనావవతు। సహనౌ భునక్తు । సహవీర్యం కరవావహై ।
తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహై॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥

(కృష్ణ యజుర్వేదము తైత్తరీయ ఉ ॥ 2-1-1)

తా॥ వేదమాత గురుశిష్యులమైన మనలనిరువురను రక్షించుగాక! పోషించుగాక! మిక్కిలి ప్రజ్ఞాసంపన్నులమై ఉద్యమింతుముగాక! మన స్వాధ్యాయము చురుకుగా నుండి ఫలవంతమగుగాక! ఈ సందర్భములో వేదా విద్యావ్యాప్తికి విఘ్నము కలుగకుండునట్లు మనమిరువురము ద్వేషింపకుందుముగాక! సర్వశాంతి కల్గుగాక!

ఓం యశ్చందసామృషభో విశ్వరూపః। ఛన్దోభ్యోధ్య మృతాత్సంబభూవ।
సమేన్ద్రో మేధయా స్పృణోతు। అమృతస్య దేవధారణోభూయాసం। శరీరం
మే విచర్షణం । జిహ్వామే మధుమత్తమా। కర్ణాభ్యాం భూరివిశ్రువం।
బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః। శ్రుతం మే గోపాయ॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

(కృష్ణ యజుర్వేదము తైత్తరీయ ఉ॥ 1-1-4)

అమృత స్వరూపమును, వేదము వలన పుట్టినదై వేదములలో శ్రేష్ఠమైనదియు, బ్రహ్మ స్వరూపమును, పరమేశ్వర స్వరూపమునగు ఓంకారము నన్ను మఱుపు లేని బుద్ధితో స్పృశించును గాక! ప్రకాశ స్వరూపమగుఓ ప్రణవమా! బ్రహ్మజ్ఞానము యొక్క ధారణ నాకు సిద్ధించును గాక! నా శరీరము పరిశుద్ధమగును గాక! నా నాలుక మాధుర్యము నందించును గాక! మహత్తైన వాటిని విను వాడనగుదును గాక! ఓంకారమా! నీవు బ్రహ్మవైనను లౌకిక ప్రజ్ఞచే గప్పబడిన దానవైతివి. ఇటువంటి నీవు నేను వినిన ఆత్మజ్ఞానము మొదలుగా గల విజ్ఞానమును రక్షింపుమా! సర్వశాంతి గల్గుగాక!

ఓం అహం వృక్షస్య రేరివ । కీర్తిః పృష్ఠం గిరేరివ । ఊర్ధ్వ పవిత్రో
వాజినీవ స్వమృత మస్మి । ద్రవిణం సవర్చసం । సుమేధా అమృతోక్షితః।
ఇతి త్రిశంకోర్వేదాను వచనమ్॥

ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః॥

(కృష్ణ యజుర్వేదము తైత్తరీయ ఉ॥ 1-10-1)

తా॥ నేను నాశస్వరూపమైన జన్మ జరామరణాది రూపమగు దేహమను సంసార వృక్షమునకు అంతర్యామి స్వరూపము చేత ప్రేరకుడనున్నూ, పర్వత పృష్ఠ భాగము వలె ఖ్యాతి గలవాడనున్నూ, సూర్యుడిచేత ప్రసిద్ధుడనున్ను, అమృత స్వరూపుడనున్నూ అగుచున్నాను. సంసార స్థిత్యుత్పత్తి సంహారముల యందు నైపుణ్యము యొక్క కూడిక వలన సర్వజ్ఞత్వ లక్షణ రూపమైన మంచి బుద్ధి గలవాడను. మరణ ధర్మము లేనివాడను, క్షీణింపని వాడను నగుచున్నానని యీ ప్రకారము త్రిశంకుమహర్షి యొక్క ఆత్మైకత్వ జ్ఞానానుకూలమైన వాక్యమును దేవతా ఛందస్సులతో నుపాసించువాడు స్వాధ్యాయ ప్రాప్తి ద్వారా అంతఃకరణ శుద్ధి కల్గి బ్రహ్మవిద్యాప్రాప్తి నొందుచున్నాడు. సర్వత్రిపుటుల శాంతి కలుగుగాక!

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావ శిష్యతే॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥

(శుక్ల యజుర్వేదము - ఈశ - బృహదారణ్యకములు)

తా॥ సచ్చిదానంద ఘనమగు ఆ పరబ్రహ్మము సదా సర్వదా సర్వ విధముల పూర్ణమైనది. ఈ విశ్వము కూడా పూర్ణమైనదే. ఆ పూర్ణమునుండి ఈ పూర్ణము ఉద్భవించుచున్నది. కాని ఆ పూర్ణము నుండి ఈ పూర్ణమును సంగ్రహించినను, విడచినను, పూర్ణమే మిగిలియుండును. అనగా తత్ స్వరూపముగా నున్నను, మాయవలన కలిగిన విశ్వమందు త్వంస్వరూపముగా నున్నను, విశ్వము పుట్టి, పెరిగి, క్షీణించి నశించినను తత్, త్వంలు అభేదమైనందున అది ఎప్పుడూ పూర్ణమే. విశ్వము మాయ (భ్రాంతి) కనుక అది యును శూన్యమే. సర్వశాంతి గల్గుగాక.

ఓం ఆప్యాయన్తు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుశ్శ్రోత్ర మథోబల మిన్ద్రియాణిచ।
సర్వాణి సర్వం బ్రహ్మోప నిషదం। మాహం బ్రహ్మ నిరాకుర్యాం। మామా బ్రహ్మ నిరాకరోద నిరాకరణ మస్త్వ నిరాకరణం మేఅస్తు।
తదాత్మని నిరతేయ ఉపనిషత్సు ధర్మాస్తే మయి సన్తుతే మయిసన్తు॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

(సామవేదము - కేన - ఛాందోగ్యములు)

తా॥ ఉపనిషత్తులచే ప్రతిపాదింపబడిన బ్రహ్మము నాయొక్క అంగములు, వాక్కు, నేత్రములు ప్రాణము, కర్ణములు, బలము, ఇంద్రియములు మొదలగువానిని తృప్తి పరుచుగాక! వేదాంత ప్రతిపాద్యమైన బ్రహ్మమే సర్వమూ నగును. బ్రహ్మము నన్ను నిరాదరణ చేయకుండును గాక! నేను బ్రహ్మమును నిరాదరణ చేయకుండునట్లనుగ్రహించును గాక! నావిషయ మందు ఆదరణము గలుగు గాక! నాకు విశ్వాసము (లక్ష్యభావము) సంపన్న మగును గాక! ఆ బ్రహ్మమందాసక్తి గల నాయందు, ఉపనిషత్తులందు చెప్పబడిన ధర్మము లేవి గలవో అవి నాయందుండునుగాక! సర్వశాంతి గలుగు గాక!

ఓం వాంగ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠిత మావిరావీర్మ ఏధి। వేదస్యమ ఆణీస్థః। శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతే నాహోరాత్రాస్సంద ధామి ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి తన్మామవతు । తద్వక్తారమవతు। అవతు మా మవతు వక్తారమ్॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥ (ఋగ్వేదము - ఐతరేయ ఉపనిషత్తు)

తా॥ నా వాక్కు నిరంతరము మనః స్వరూపమున స్థిరమగు గాక! నా మనస్సు వాక్కునందు నెలకొని యుండు గాక! ఓ జ్యోతి స్వరూపమగు పరమాత్మా! నా అజ్ఞత్వమును బోగొట్టి నాకు ప్రకాశము గలుగునట్లను గ్రహింపుము. ఓ మనోవాక్కులారా! నాకు అనుగ్రహింపబడు గ్రంథము నొసంగుటకు సమర్థులగుదురుగాక! నాచే వినబడిన గ్రంథమును, దాని అర్థమును నేను మరువక యుందును గాక! అధ్యయనము చేసి మరువక యుందు గ్రంథమును నేను రేయింబవళ్ళు అనుసంధానము చేయుదును గాక! యదార్థ వస్తువునే ప్రతిష్ఠించుకొందును గాక! సత్యమనే వచింతును గాక! మీద చెప్పబడిన బ్రహ్మము శిష్యుడనగు నన్నును, బోధకులగు ఆచార్యులను రక్షించును గాక! శాంతి గల్గుగాక.

ఓం భద్రంనో అపివాతయ మనః॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తా॥ ఓ మనసా! మాకు శ్రేయమును సంపాదింపచేయుము, శాంతి!

ఓమ్ భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః॥
స్థిరైరంగై స్తుష్టు వాంసస్తనూ భిర్వ్యశేమ దేవహితం యదాయుః । స్వస్తిన
ఇన్ద్రో వృద్ధశ్రవాః॥ స్వస్తి నః పూషా విశ్వవేదాః । స్వస్తి సస్తార్క్ష్యో
అరిష్ట నేమిః । స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః (అథర్వవేదము - ప్రశ్నోపనిషత్)

తా॥ ఓ దేవతలారా! గురుశిష్యులమగు మేము మీ మంగళకరమైన వాక్కులను చెవులార వినెదము గాక! పూజ్యులైన యజ్ఞదేవత లారా! కన్నులచే మేము మీ మంగళకరములైన రూపములను చూసెదము గాక! దృఢమైనట్టి అవయవముల చేతను శరీరముల చేతను స్తోత్రముల చేయుచున్న వారము అగుచు, మా జీవితమును దేవతలకు ప్రియమగు నట్లు చేయుదుము గాక! సర్వదిగంత విశ్రాంత కీర్తిగల ఇంద్రుదు మాకు శుభములను ఒసంగుగాక! సర్వజ్ఞుడైన సూర్యుడు మాకు శుభముల నొసంగును గాక! సర్వజ్ఞుడైన సూర్యుడు మాకు శ్రేయములను గలుగజేయును గాక! శుభముల కాధారుండైన గరుత్మంతుడు మాకు శుభము నిచ్చును గాక! దేవ గురువైన బృహస్పతి మాకు మంగళము నొసంగు గాక!

ఓం యో బ్రహ్మాణం విదధాతి పూర్వం । యోవై వేదాంశ్చ ప్రహిణోతి
తస్మై । తం హ దేవమాత్మ బుద్ధి ప్రకాశం । ముముక్షుర్వై శరణమహం
ప్రపద్యే॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

(యజర్వేదము - శ్వేతాశ్వతరోపనిషత్ 6-18)

తా॥ ఏ పరమాత్మ ప్రపంచ సృష్టికి ముందు హిరణ్య గర్భుని సృజించి వానికి వేదము లొసంగెనో, అట్టి స్వయం ప్రకాశకుడును దేహేంద్రియ బుద్ధులం దంతర్యామి రూపమున నుండి తత్తత్కర్మాను సారముగ వాటి నాయా

కార్యములందు నియమించు వాడునునగు ఆ పరమాత్మను ముముక్షువగు నేను శరణు పొందుచున్నాను. సర్వశాంతి గల్గుగాక.

ఈశావాస్యోపనిషత్

శాంతి మంత్రము

ఓం పూర్ణమదః పూర్ణమిదం, పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమే వా పశిష్యతే॥
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

భావము : ఓం అదిపూర్ణము. ఇది పూర్ణము, పూర్ణము నుండి పూర్ణము వెల్వడినది. పూర్ణమునకు పూర్ణము కలుపబడినను, పూర్ణము నుండి పూర్ణమును తీసివేసినను, పూర్ణమే మిగులును.

మంత్రము :

ఓం ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథా, మాగృధః కస్యస్విద్ధనమ్॥

భావము : ఇది అంతయు ఈశునిచే నిండి యున్నది. మార్పును పొందు స్వభావము కల ఈ జగత్తులో అన్నిటియందు, ఈశుడున్నాడు. ఈశుడు లేనిది, కానిది, ఏదియును లేదు. ఈశ భావముతో నుండి జగత్తును త్యాగ భావముతో అనుభవించుము. దేనిని ఆశింపకుము. ఈ ప్రాప్తించినదంతయు ఎవరిది?

కుర్వన్నే వేహ కర్మాణి జిజీవిషే చ్ఛతం సమాః
ఏవం త్వయి నాన్య థేతోఽ స్తి నకర్మ లిప్యతే నరే॥

భావము : ఈ జగత్తులో కర్తృత్వ భావము లేక విహిత కర్మలు చేయుచునే నూరేళ్ళు జీవించుటకు సంకల్పించుకొనుము. ఇట్టి వాడయినచో నీకు కర్మ ఫలము అంటుకొనదు. నరుడైన నీకు తరించుటకు ఇంతకన్నా మఱొక మార్గము లేదు.

అసుర్యా నామతే లోకాం అంధేన తమ సావృతాః।

తాంగ్‌స్తే ప్రే త్యాభిగచ్ఛంతి యేకే చాఽత్మహనో జనాః॥

భావము : ఎవరైతే, ఆత్మ నెఱుగరో వారుమృతులై దట్టమైన చీకటి గల లోకములను పొందెదరు.

అనేజదేకం మనసో జవీయో నైనద్ దేవా ఆప్నువన్ పూర్వమర్షత్

తద్ధావతోఽ న్యా నత్యేతి తిష్ఠత్ తస్మిన్నపో మాతరిశ్వా దధాతి॥

భావము : ఆత్మ ఒక్కటే. అదిద కదలదు. మనస్సుకు మించిన వేగము కలది. దీనిని ఇంద్రియములు సమీపింపజాలవు. అది కదలకయే, పరుగెత్తు చున్నవాని నన్నింటిని అతిక్రమించి పోవును. ఎందుకనగా అది సర్వవ్యాపకము. విశ్వశక్తి (ప్రాణవాయువు) యా ఆత్మ ఉనికిచే చేతనముల (ప్రాణుల) కార్యములను నిర్వహించుచున్నది.

తదే జతి తన్నైజతి త ద్దూరే త ద్వదంతికే

త దంత రస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః॥

భావము : ఆత్మ చలించును (సగుణస్థితి), చలింపదు (నిర్గుణస్థితి). అది దూరములో ఉన్నది, అజ్ఞానికి దూరము. సమీపములో ఉన్నది, జ్ఞానికి తనలోనే ఉన్నది. అన్నింటికి లోపలను వెలుపలను ఉన్నది.

యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యే వాను పశ్యతి

సర్వభూతేషు చాఽత్మానం తతో న విజుగుప్సతే॥

భావము : ఏ జ్ఞాని తనలో సర్వభూతములను, మరియు సర్వభూతములందు తననూ దర్శించునో, అతడు దేనినిన్నీ ఏవగించు కొనడు.

యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవా భూ ద్విజానాతః

తత్ర కో మోహః కఃశోక ఏకత్వ మను పశ్యతః॥

భావము : ఏ జ్ఞాని సర్వభూతములు (తాను కూడ) ఒకే ఆత్మయని అనుభూతికి

వశుడగునో ఆ స్థితిలో అతడు అన్నింటిలో, ఏకత్వమును దర్శించును. అట్టి విజ్ఞానికి మోహమేల ? శోక మేల?

సపర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణమ్

అస్నావిరగ్ం శుద్ధ మపాప విద్ధమ్

కవి ర్మనీషీ పరిభూ స్వయం భూః యథాతథ్యతోఽ

ర్థాన్ వ్యధధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః॥

భావము : ఆ పరమాత్మ సర్వవ్యాపి, స్వయం ప్రకాశము, అశరీరి, పూర్ణము, మాంస రహితము (కండలు లేనిది), పరిశుద్ధము, అజ్ఞాన దూరము, సర్వద్రష్ట, సర్వజ్ఞాని, సర్వావృతము, స్వయంభువు, సర్వవిధి నిర్వాహకము.

అంధం తమః ప్రవిశన్తి యేఽ విద్యా ముపాసతే

తతో భూయ ఇవతే తమో య ఉ విద్యాయాగ్ం రతాః॥

భావము : ఎవరైతే అవిద్యను ఉపాసింతురో, వారు దట్టమైన చీకటిలో పడుదురు. ఎవరైతే మరి విద్యయందు ఆసక్తులో వారు తరువాత తమస్సును వ్యతిరేకించగలరు.

అన్యదేవాహు ర్విద్యయా అన్యదాహు రవిద్యయా

ఇతి శుశ్రుమ ధీరాణాం యేన స్తద్విచ చక్షిరే॥

భావము : విద్య వలన మంచిఫలము, అవిద్య తెలియుట వలన దాని వ్యతిరేక ఫలము కలుగునని వివేకవంతులైన జ్ఞానుల ద్వారా వినడమైనది.

విద్యాంచాఽ విద్యాంచ యస్త ద్వేదో భయం సహ

అవిద్యయా మృత్యం తీర్త్వా విద్యయాఽ మృత మశ్నుతే॥

భావము : ఎవరైతే విద్యను, అవిద్యను, ఆ రెండింటిని కూడ చక్కగా వివరంగా తెలిసికొనునో, అతడు, అవిద్య విడచుటచే మృత్యువును తరించి విద్యచే అమరత్వమును సాధించును.

అంధం తమః ప్రవిశన్తియేఽ సంభూతి ముపాసతే
తతో భూయ ఇవతే తమో య ఉ సంభూత్యాగ్ం రతాః॥

భావము : ఎవరైతే ప్రకృతిని, ప్రవృత్తిని ఆరాధిస్తారో వారు మరింత అజ్ఞానమందు ప్రవేశిస్తున్నారు. మరి ఎవరైతే తత్త్వమందు ప్రీతితో నుందురో తరువాత వారు తమస్సు నారాధించుటను వ్యతిరేకించెదరు.

అన్యదే వాహుః సంభవా దన్య దాహు రసంభవాత్
ఇతి శుశ్రుమ ధీరాణాం యేన స్తద్విచ చక్షిరే॥

భావము : స్వతసిద్ధము కాని దానిని తెలియుటవలన, దాని వ్యతిరేక ఫలమును స్వయం సిద్ధమైన దాని వలన మంచి ఫలమును కలుగునని వివేకము గల జ్ఞానుల వలన వినడమైనది.

సంభూతించ వినాశంచ, యస్తద్వేదోభయం సహ
వినాశేన మృత్యుం తీర్త్వా సంభూత్యాఽ మృత మశ్నుతే॥

భావము : ఎవడైతే నిత్యత్వమును, వినాశమును రెంటిని గూడ చక్కగా, వివరంగా తెలిసికొనునో, అతడు ఈ వినాశమను వాసనను విడచి తరించును. సత్యత్వము చే అమరత్వము ను పొందును.

హిరణ్యయేన పాత్రేణ సత్యస్యాఽ పిహితం ముఖమ్
తత్త్వం పూషన్న పావృణు సత్య ధర్మాయ దృష్టయే॥

భావము : బంగారు పాత్రచే సత్యదేవత ముఖము కప్పబడియున్నది. ఓ సూర్యదేవా! సత్య ధర్మ నిష్ఠ గల నేను చూచుటకై ఆ పాత్రయొక్క మూతను తొలగింపుమా!

పూష న్నే కర్షే యమ సూర్య ప్రాజాపత్య
వ్యూహ రశ్మీన్ సమూహ తేజో యత్తే
రూపం కళ్యాణ తమం తత్తే పశ్యామి
యోఽసా వసౌ పురుషః సోఽహ మస్మి॥

భావము : ఓ పోషకుడా! నీ అనుగ్రహముచే సత్యదృష్టిని పొందిన నేను నీ మంగళ కరమైన రూపమును చూచెదను. అప్పుడు నీలో నుండు పురుషుడను నేనే కదా! యని తెలిసికొందును.

వాయు రనిల మమృత మథేదం భస్మాంతం శరీరమ్
ఓం క్రతో స్మర కృతం స్మర, క్రతో స్మర కృతం స్మర॥

భావము : నాప్రాణవాయువు (శ్వాస) శాశ్వతమైన విశ్వవాయువులో లీనమగుగాక! ఈ శరీరము భస్మమగు గాక! కనుక ఓ జీవా! చేసిన కర్మలను పశ్చాత్తాపముతో స్మరింపుమా! బ్రహ్మ భావనతో నుండుచు కర్మలను చేయనివానివలె నుండుము.

అగ్నేనయ సుపథా రాయే అస్మాన్ విశ్వాని దేవ వయునాని విద్వాన్
యుయోధ్యస్మజ్జు హురాణమేనో భూయిష్ఠాంతే, నమ ఉక్తిం విధేమ॥

భావము : ఓ అగ్నిదేవా! మమ్ము మాసుకృత ఫలములను పొందుటకై మంచి మార్గంలో తీసుకుని పొమ్ము. మా అన్ని కర్మములను తెలిసికొనిన నీవు మా కల్పిత పాపమును నిర్మూలింపుము. మరల మరల మేము నీకు అనేకములైన నమస్కార వచనములను అర్పించుచున్నాము. ఓ అగ్నిదేవా! నమస్కారము.

సమాప్తమ్

వసిష్ఠ గీత

1. వసిష్ఠగురువర్య వందనాలు మీకు ఒకప్రశ్న గల్గెను గురుదేవా।
తన్ను దాతెలిసితే అన్యవృత్తేమాయెను, అది మాకు దెల్పుమ గురుదేవా॥

2. సైంధపురాయి సాగరములో గలసి తావుదకమాయెను ఓ రామా।
అటువలె ఆ మనసు శివుని ధ్యానముచేసి శివునందు గలసెను ఓ రామా॥

3. కీటకమెప్పుడు భ్రమరధ్యానము జేసి భ్రమరంబు తానాయె ఓ రామా।
అటువలె ఆ మనసు శివుని ధ్యానము జేసి శివుడు తానాయెను ఓ రామా॥

4. శ్రీ గంధములయందు వున్న వృక్షములన్ని శ్రీగంధ మాయెను ఓ రామా
అటువలె సత్సంగమిబ్బన వారికి కలదు బ్రహ్మానంద మోరామా॥

5. కర్పూర రాశందు దీపంబు పెట్టితే ఏమి మిగులకపోయె ఓ రామా।
అటువలె కొన్నాళ్ళు అహంవృత్తితో వుండి అది చనిపోయెను ఓ రామా॥

6. సూర్యుండు తమస్సును చూడవలెననుకొన్న కానరాదాయెను ఓ రామా।
తాబ్రహ్మమైయుండి సృష్టి చూదామంటే చిద్రూపమాయెను ఓ రామా॥

7. చిత్రములో వ్రాసిన స్త్రీరూపములు జూచి బుద్ధులు భ్రమింతునా ఓ రామా।
వెర్రివానికి చూడ వృత్తులే సత్యమౌ గాని, బ్రహ్మసత్యమౌనా ఓ రామా॥

8. విస్తర్లో భోంచేసి విసరి పారవేసిన, అది ముట్టుదుమా ఓ రామా।
అటువలె వర్ణాశ్రమాచార మతాభిమానములు వర్తించునా ఓ రామా॥

9. పాము కుబుసము విడిచి పశ్చాత్తాపమున పట్టుమని వెదుకునా ఓ రామా।
అటువలె యోగి జనన మరణాదుల యెన్నడెరుగబోడు ఓ రామా।

10. అగ్నిహోత్రుడెవడు ఉష్ణస్వరూపుడై శీతలామెరుగునా ఓ రామా।
తన్నుతా దెలుసుండి తాబ్రహ్మమైయుండి దేహాలు కోరునా ఓ రామా॥

11. దేహమెరుగక యుండి కర్మేట్లు జేతురు కర్మమందురే జనులు ఓరామా।
స్వప్నమొందినవాడు కర్మిగాని యట్లు యోగి దేహ మెరుగడు ఓ రామా॥

12. ధనుర్ధరుడు అంబుపట్టి విడిచిన వెనుక క్షణమైన నిలుచునా ఓ రామా।
ప్రారబ్ద కర్మలు కాల్చినా యోగికి తిరిగె ప్రారబ్ధమున్నదా ఓ రామా॥

13. కుండ కులాలుడు దండంబు త్రిప్పక చక్రంబు తిరుగునా ఓ రామా॥
మౌనియెరుకా లేక మానసేంద్రియాలు మాట దప్పిపోవునా ఓ రామా॥

14. చలనంబు లేనట్టి రాజయోగిని జూచి చలియించెనందురే ఓ రామా।
ఓడలోపలనున్న వానికే దరిచెట్లు నడచి నట్లుండె ఓ రామా॥

15. నీవు చూడనైన నిప్పుచదలంటుదు మరి నీరముకు తుప్పట్టునా ఓ రామా।
అటువలె యోగి జనన మరణాదులా యెన్నడెరుగాబోడు ఓ రామా॥

16. ఎన్నడైన దినమణి దీప్తి కావలెనని దీపాల కోరునా ఓ రామా।
సచ్చిదానందుడై అనృతజడదుఃఖదేహాలు కోరునా ఓ రామా॥

17. ఎన్నడైనా సంద్రము కెరటాలనుండి వినయంబు కోరునా ఓ రామా।
ఎన్నడైనా నదులు తృష్ణచేత తాము కష్టురాళ్ళాయెనా ఓ రామా॥

18. సింహాసనమెక్కి భూమి నేలెడి రాజు భిక్షమెత్తుట కలదా ఓ రామ।
అహంబ్రహ్మాస్మి పిదప తత్పదమొంది మరల ఇది నేను అనునా ఓ రామా॥

19. సువర్ణపుష్పక మెక్కినవాడు తిరిగి శునకమెక్కబోవునా ఓ రామా।
దేశికేంద్రునిచేత దేవుడైన యోగి, దేహాలు కోరునా ఓ రామా॥

20. పూర్ణబోధానందబ్రహ్మమైన యోగి పుణ్యపాపమెరుగునా ఓ రామా।
ఎవనిగూర్చి యోగికర్మ మాచరించు అంతటా తానైయుండి ఓ రామా॥

21. భార్యాపిల్లలు లేక పరకాంతల గూడి బ్రహ్మచర్యుడా కాడు ఓ రామా।
ఆత్మకంటె అన్యమెరుగనివాడు అతడు బ్రహ్మచర్యుడు ఓ రామా॥

22. రాగాదులతో గూడిభేదాలు విడువక అతడు గృహస్థుడు కాడు ఓ రామా।
సర్వభూతములందు సమముగా జూచు సత్యగృహస్థుడు ఓ రామా॥

23. వనమునందుండి వనిత నపేక్షించిన వానప్రస్థుడు గాడు ఓ రామా॥
కామిగాక యుండి నిష్కామియై యున్న యోగి గృహస్థుడు ఓ రామా॥

24. గృహములో గూర్చుండి విషయాలు విడువక అదికాదు సన్యాసమో రామా।
గృహములో గూర్చుండి విషయాలు విడిచిన అది శుద్ధసన్యాసమో రామా॥

25. జుట్టుజంద్యములు తీసి తలబోడి చేసుకొనుట అదికాదు సన్యాసమో రామా।
దేహమేతాగాక దేవుడు తానైన అది శుద్ధసన్యాసమో రామా॥

26. సన్యాసమని సంగమమపేక్షింప అది కాదు సన్యాసమో రామా।
సచ్చిదానందుడై సకల సంకల్పాలు విడుచుటే సన్యాసమో రామా॥

27. దారాపుత్రాదులు లేక తనువు తాననుకొన్న అదికాదు సన్యాసమో రామా।
తానుతత్త్వ మసియై తనువు తాగాకున్న అది శుద్ధసన్యాసయో రామా॥

28. కానలలో యుండి కందమూలాలు తింటున్న తాగాదు బ్రహ్మర్షి ఓ రామా।
తాను తత్త్వమసియై తనువు తాగాకున్న అది శుద్ధసన్యాసమో రామా॥

28. కానలలో యుండి కందమూలాలు తింటున్న తాగాదు బ్రహ్మర్షి ఓ రామా।
అయమాత్మబ్రహ్మమని అనుభవించిన యోగి యిది నేను అనునా ఓ రామా॥

29. పరమ ఏకాంతమున పాము పుట్టలోనుండి పాము నిన్నెరుగునా ఓ రామా।
కామి యేకాంతమున కొండగుహలోనుండి కామి నిన్నెరుగునా ఓ రామా॥

30. ఓర్పుతో వృక్షములు ఒకచోట కూర్చుండి అవి నిన్నెరుగునా ఓ రామా।
ఆరు విడువక యుండి అచలమని గుర్చున్నవాడు నిన్నెరుగునా ఓ రామా॥

31. పశువులు మౌనముపట్టి పలుకవు అవి నిను నెరుగునా ఓ రామా।
మాయవేషము దాల్చి మౌనంగా గూర్చున్న మందులు నిన్నెరుగునా ఓ రామా॥

32. గంగస్నానము జేసి పంగనామాలు పెట్టిన దొంగ నిన్నెరుగునా ఓరామా।
గంగతీరమునందు కొంగధ్యానము చేసి కొంగ నిన్నెరుగునా ఓ రామా॥

33. కలకాలము కప్పకడు నీళ్ళలో మునిగి కప్ప నిన్నెరుగునా ఓ రామా।
సదాచారుడునని చన్నీళ్లలో మునిగి సంధ్యకుడు నిన్నెరుగునా ఓ రామా॥

34. నేత్రము లేనట్టి అంధుడు అద్దములో అతని మొకమెరుగునా ఓ రామా।
తన్నుదా దెలియుక, తనువు తాననుకొన్న తపసి నిన్నెరుగునా ఓ రామా॥

35. అగ్ని హోత్రమునందు పడిన కాష్ఠంబు లన్ని అగ్నిహోత్రమైనట్లు
బ్రహ్మనిష్ఠునిచూడ భూతమంత్రము లన్నియు బ్రహ్మరూపమాయె ఓ రామా॥

36. ప్రపంచపురియందు పాపకర్మపు నది పారుతూ యున్నది ఓ రామా।
ఆ నదివృత్తాంతము దెల్పెదను ఆదరముతో వినుము ఓ రామా॥

37. అహంభావమె వుదకము, ఆవరణ మదిలోతు, రాగాదులె పొడవు ఓ రామా।
సుఖదుఃఖములె బురద, యీషణత్రయంబులె వెడల్పు ఓ రామా॥

38. ఆశయే అతవడి, అజ్ఞానమే సుడి, సంకల్పాలె తరంగాలు ఓ రామా।
అవివేకు లెల్లరు ఆ నది యీదబోయి అక్కడే మునుగుదురు ఓ రామా॥

39. గుండు మెడగట్టుకొని, నిండినా నదిలోను మునిగి తేలగలరా ఓ రామా।
ఆశపాశముచేత అంధులైన వారు ఆనదిలో మునుగుదురు ఓ రామా॥

40. గారడీడు గడ్డిపరకను సర్పముగ జేసి తాభయపడునా ఓ రామా।
సంకల్పజన్యాలైన అన్యదేవతలనుగూర్చి యోగి పూజించునా ఓ రామా॥

41. సద్గురువుని సేవించి సచ్చిదానందులై సద్గతి నొందును ఓ రామా।
గార్గేయి సద్గురుని సద్బోధమహిమచే శివుడు తానాయెను ఓ రామా॥

॥వసిష్ఠ గురువర్యావందనములు మీకు ఒకప్రశ్నగల్గెను గురుదేవా॥
॥తన్ను దాదెలిసితె అన్యవృత్తేమాయెను అది మాకు దెల్పుమ గురుదేవా॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః



ధర్మసూక్తులు

1. బద్ధుడనగా నెవడు? ప్రాపంచిక విషయములందు ఆసక్తిగలవాడు.
2. ముక్తుడనగా నెవడు? ప్రపంచ విషయములందు విరక్తిగలవాడు.
3. ఘోరనరకమనగానేది? దేహాభిమానమే.
4. స్వర్గమనగానేది? దేహాభిమానమును విడుచుట.
5. సంసారదుఃఖమును హరించునదేది? ఆత్మవిచారణ.
6. నరకమునకు ముఖ్యద్వారములేవి? కామ, క్రోధ, లోభములే.
7. జీవులకు సుఖమిచ్చునదేది? అహింస.
8. సుఖముగా నిద్రించువాడెవడు? పరమాత్మయందు మనసును సంలగ్నము చేసినవాడు.
9. శత్రువులనగా నెవరు? అస్వాధీనమైన యింద్రియములే.
10. మిత్రులనగా నెవరు? స్వాధీనమైన యింద్రియములే.
11. దరిద్రుడనగా నెవరు? అంతులేని ఆశగలవాడు.
12. భాగ్యవంతుడనగా నెవరు? దొరికినదానితో తృప్తిజెందువాడు.
13. బ్రతికియుండియు చచ్చినవాడెవడు? ముక్తికొఱకు ప్రయత్నించనివాడు.
14. గురువు అనగా నెవరు? సత్యాసత్యములను గురించి ఉపదేశించువారు.
15. శిష్యుడనగా నెవరు? గురువుగారిని సాక్షాత్తు పరబ్రహ్మముగా చూచినవాడు.
16. భవరోగమనగా నేది? మాటిమాటికి పుట్టుట చచ్చుటయే.
17. ఇట్టి భవరోగములకు ఔషధమేది? తన్ను తానెవరో విచారించి తెలుసుకొనుట.
18. ఉత్తమమగు భూషణమేది? సత్ప్రవర్తన
19. ఉత్తమమైన తీర్థమేది? పరిశుద్ధమైన మనస్సు.

20. మూర్ఖుడనగా నెవడు? విమర్శనాజ్ఞానం లేనివాడు.
21. జగత్తును జయించిన వాడెవడు? మనస్సును జయించినవాడు.
22. ముఖమునకు అలంకారమేది? సద్విద్య, చక్కనివాక్కు
23. నిష్కామకర్మవలన కలుగు ఫలమేది? చిత్తశుద్ధి.
24. మెఱుపు తీగవలె చంచలమైన దేది? ధనము, యౌవనము, ఆయుస్సు.
25. లోకమున దుర్లభమైన వస్తువేది? సద్గురువు లభించుట, సజ్జన సాంగత్యము, బ్రహ్మవిచారణ.

గీతాసారం

1. గతమంతా మంచే జరిగింది.
2. వర్తమానం కూడా మంచే జరుగుతున్నది.
3. భవిష్యత్తు కూడా మంచే జరుగుతుంది.
4. నువ్వు అనుభవిస్తున్నదంతా ఇహలోకపు సంపదే.
5. నువ్వు అనుభవించేది ఇక్కడే వదిలివేయాలి.
6. నువ్వు అనుభవించే ఈ భోగం, నిన్న వేరొకరి సొత్తు, నేడు నీదిగా అయింది, రేపు వేరొకరి స్వంతం అవుతుంది.
7. మార్పు అనేది ప్రకృతి సహజం.
8. అందుచేతనే దుఃఖించవలసిన పనిలేదు
9. నీవు ఆనంద స్వరూపుడవు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

సేకరణ

రామానందస్వామి